తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | నిజామాబాద్-కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
13 సెప్టెంబర్ 2025
పేజీలు : 8

# మహిళలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించాలి

- వెలిచాల గ్రామపంచాయతీ భవనంలో సభ
- హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**రామడుగు(జనంసాక్షి):** అంగన్వాడి అంగన్వాడి పాఠశాలల్లో పిల్లలకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు అంగన్వాడి టీచర్లు మంచి శిక్షణ పొంది నైపుణ్యంతో సృజనాత్మకతో పిల్లలకు బోధించడం పట్ల వారి సేవలు బాగున్నాయని అన్నారు అంగన్వాడి టీచర్లు ఇలా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడి సేవలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగే సభకు హాజరై మహిళలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామంలోని ప్రతి మహిళా ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడి బోధనకు ఉపయోగించే ఆట వస్తువులు. ప్రీస్కూల్ కిట్లతో నిర్వహించిన ప్రీస్కూల్ మేళా ఆకట్టుకుంది చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఇన్విటేషన్ అధికారి సాజిత, ఎంపీడీవో రాజేశ్వరి, ఎమ్మార్వో రాజేశ్వరి, సిడిపిఓ నర్సింగారాణి మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ సుధారాణి స్పెషల్ ఆఫీసర్ అనిల్ ప్రకాష్ పాల్గొన్నారు



# ఎం.ఎం.పీ.టీ.ఎఫ్ అమలుకు సహకారమందిస్తాం

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లాలో వలసదారులు, దుర్బల కుటుంబాల స్థితి స్థాపకతను మెరుగుపర్చాలనే లక్ష్యంతో యుఎన్ఓ ద్వారా ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న మైగ్రేషన్ మల్టీ పార్ట్ నర్ ఫండ్ (ఎం.ఎం.పీ.టీ.ఎఫ్) కార్యక్రమాన్ని పక్కాగా అమలు పరుస్తూ, నిర్దేశిత లక్ష్యాలు సిద్ధించేలా జిల్లా యంత్రాంగం తరపున పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమ అమలు విషయమై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో కలెక్టర్ శుక్రవారం సమీక్ష సమావేశం జరిపారు.

మిగతా 8లో

# జేఐహెచ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

## కరీంనగర్ లో రెండు చోట్ల నిర్వహణ..
## 200 యూనిట్ల రక్తం సేకరణ..
## పెద్ద సంఖ్యలో తరలివచ్చిన యువత



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్12 (జనంసాక్షి):** ప్రవక్త మహ్మద్ జన్మదిన మాసోత్సవాల సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ (జేఐహెచ్), రుమాన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా బ్లడ్ బ్యాంక్ ట్రస్ట్ సౌజన్యంతో నగరంలోని తెలంగాణ చౌక్, నాకా చౌరస్తాలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించారు. తెలంగాణ చౌక్ రక్తదాన శిబిరాన్ని వన్ టౌన్ సీఐ రాంచందర్ రావు ప్రారంభించగా, మాజీ కార్పొరేటర్లు ఫేరోజ్, రమణ రావు, జేఐహెచ్ మంకమ్మతోట ప్రెసిడెంట్ ఎండీ ఖైరుద్దీన్, సాజిద్ ఖాన్, సీనియర్ జర్నలిస్టు నిసార్ అహ్మద్, మౌలానా షోహెబ్ లతీఫీ, షాద్, జేఐహెచ్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ సోహెబ్ అహ్మద్ ఖాన్, మొహ్మద్ అబరారుద్దీన్, ఎండీ జకరీయ, అజీజ్ మహ్మద్, అమ్మార్ లతీఫీ తదితరులు పాల్గొన్నారు. నాకా చౌరస్తాలో త్రీటౌన్ సీఐ జాన్ రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... సేవ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని, ఒకరి రక్తదానంతో ఒకరి ప్రాణం కాపాడవచ్చని, రక్తదానం మహాదానమన్నారు. కార్యక్రమంలో 150 యూనిట్ల రక్తం సేకరించామని బ్లడ్ బ్యాంక్ వారు తెలిపారు.



# వాగులో చిక్కుకున్న ట్రాక్టర్

**ముత్తారం, సెప్టెంబర్ 12 (జనంసాక్షి)** ముత్తారం మండలం పారుపల్లి గ్రామంలోని ఓ వ్యక్తికి చెందిన ట్రాక్టర్ గ్రామ శివారులోని మానేరు వాగులో చిక్కుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ట్రాక్టర్ మానేరు వాగులోకి ఇసుక కోసం వెళ్లగా మానేరు డ్యామ్ లో నీటి తీవ్రత ఎక్కువ అవ్వడంతో సంబంధిత అధికారులు శుక్రవారం గేట్లను ఎత్తి వేయడంతో ఒకసారిగా వాగులోకి భారీగా నీరు రావడంతో ట్రాక్టర్ ను చుట్టుముట్టాయి దీంతో అప్రమత్తమైనా డ్రైవర్ ఈ విషయం గ్రామస్థులకు తెలియజేయడంతో మరో రెండు ట్రాక్టర్లను తీసుకవచ్చి అతి కష్టం మీద బయటకు తీశారు. దీంతో డ్రైవర్ తోపాటు ట్రాక్టర్ సురిక్షంగా బయటికి రావడంతో గ్రామస్థులు ఊపిరిపీల్చుకున్నారు.



# యూరియా కోసం లైన్..

## పోలీస్ బందోబస్తు మధ్య పంపిణీ

**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని సొసైటీకి గురువారం యూరియా బస్తాలు వచ్చాయి. ఈ విషయం తెలుసుకున్న రైతులు శుక్రవారం ఉదయం ఏడు గంటల నుంచి సొసైటీ వద్ద పట్టా పాస్ బుక్కులు, ఆధార్ కార్డులను లైన్‌లో పెట్టి ఎదురు చూశారు. కేవలం 222 యూరియా బస్తాలు మాత్రమే రావడంతో పోలీసుల బందోబస్తు నడుమ సిబ్బంది రైతులకు యూరియా పంపిణీ చేశారు. పంటలకు సరిపడా యూరియా అందించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# పంచాయతీ భవన నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి

## జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**జగిత్యాల బ్యూరో సెప్టెంబర్12 (జనంసాక్షి)** శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటరియంలో గ్రామ పంచాయతీ భవనాలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు, భవిత సెంటర్లు, పాఠశాలల్లో గల కిచెన్ షెడ్, సౌచాలయాల నిర్మణాలపై జిల్లా పంచాయతీ ఇంజనీరింగ్, ఎంపిడివోలతో సమీక్ష నిర్వహించారు. అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ, భవిత సెంటర్ గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాలల్లో కిచెన్ షెడ్,సౌచలయాల నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. అదేవిదంగా మార్కౌట్ చేసిన పనులను త్వరగా ప్రారంభించాలని, పనులు ప్రారంభించిన భవనాలను త్వరగా పూర్తిచేసే విధంగా ఒప్పంద నిర్వాహకులకు సూచనలు ఇవ్వాలని తెలిపారు. శితిలావస్థ లో ఉన్న అంగన్వాడీ భవనాలను గుర్తించివాటి స్థానంలో నూతనంగా మంజూరైనా అంగన్వాడీ కేంద్ర భవనాల పనులు ప్రారంభించాలని కోరారు. స్థల సేకరణలో సమస్యలుంటే తెలియజేయాలన్నారు. పాఠశాల సౌచ్చలయాల నిర్మాణాల ఏర్పాటులో జాప్యం చేయకూడదని ఇదివరకే అనుమతులు ఇచ్చిన నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఏదైనా ప్రజలతో సమస్యలుంటే గ్రామ సభలో సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరుగుతున్న పనులను పర్యవేక్షించి త్వరగా పూర్తి చేయాలి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్. లత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడ్, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి రఘు వరన్, జిల్లా పంచాయతీ అధికారి మదన్మోహన్, ఈపిఆర్వో లక్ష్మణ్ రావు, ఎంపిడివో లు, పంచాయతీ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జుక్కల్ నియోజకవర్గంలో గంజాయి సాగు

**బిచ్కుంద సెప్టెంబర్ 12 (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో కొందరు చాలా చోట్ల గంజాయి సాగు చేస్తున్నారు. తాజాగా హంగర్గా గ్రామ శివారులో గంజాయి సాగు చేస్తున్నట్లు సమాచారం మేరకు బిచ్కుంద ఎక్సైజ్ శాఖ అధికారులు జుక్కల్ రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి ఓ రైతు పొలంలో దాడులు నిర్వహించగా మొత్తం147 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకొని పొలం యజమానిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని బిచ్కుంద ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ తహసిల్దార్ మారుతి, అర్ ఐ రామ్ పటేల్, ఎక్సైజ్ శాఖ నగేష్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయి పుట్‌బాల్ పోటీల్లో విజేత వీకేపీ జట్టు



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** సింగరేణి వర్క్‌పీపుల్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి పుట్‌బాల్ పోటీలను అబ్దుల్ కలాం క్రీడామైదానంలో శుక్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి డీజీఎం (ప) పీ. అరవిందర్‌రావు హాజరై టాస్ వేసి పుట్‌బాల్ ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. ఇందులో పుట్‌బాల్ పోటీల్లో ఓసీపీ-3 జట్టు, వకీలుపల్లి జట్టు తలపడగా వకీలుపల్లి గని జట్టు క్రీడాకారులు విజేతగా నిలిచిందన్నారు. ఓసీపీ-3 జట్టు రన్నర్‌గా నిలిచిందని తెలిపారు. ఆనంతరం వీరిని కంపెనీ లెవల్, కోలిండియా స్థాయి క్రీడలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పీఓ ఎస్. సాధన్, క్రీడల సూపర్‌వైజర్ నరేందర్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# వృత్తి శిక్షణా పరీక్షలు

## హాజరైన 111మంది మహిళలలు



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా సింగరేణి సేవా సమితి, ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం వృత్తి విద్యా కోర్సుల పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీఎం (ప) పీ. అరవింద్‌రావు హాజరై పరీక్షలను ప్రారంభించి మాట్లాడారు. 2024-25 సంవత్సరానికిగాను సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి విద్యా కోర్సులకు 168 మంది శిక్షణ పొందిన వారికి గాను 111 మంది హాజరయ్యారు. ఆర్జీ-2 ఏరియా పరిసర ప్రాంత మహిళలకు ఫెషన్ డిజైనింగ్, టైలరింగ్ కంప్యూటర్ కోర్సులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. కోర్సులో శిక్షణ పొందిన మహిళలకు పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలారీస్ హైస్కూల్ హెచ్‌ఎం సుందర్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎస్. సాధన్, ఖాదీ గ్రామోద్యోగ్ నుండి శివ కుమార్ పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 15శాతం లాభాల వాటా వెంటనే ప్రకటించాలి



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 15శాతం లాభాల వాటా వెంటనే ప్రకటించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ. అశోక్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్జీ-2 డివిజన్ జోన్-3 పరిధిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐఎప్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. అశోక్ పాల్గొని మాట్లాడారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హెచ్‌పీసీ కమిటీ వేతనాలు అమలు చేయాలని సింగరేణి యాజమాన్యం ప్రకటించబోయే లాభాలలో కాంట్రాక్టు కార్మికులకు 15శాతం వాటాను చెల్లించాలన్నారు, హైపవర్ కమిటీ వేతనాలు సింగరేణి యాజమాన్యం వివిధ విభాగాలలో పనిచేస్తున్న 30 వేల మంది సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు అమలు చేయాలన్నారు. అలాగే సింగరేణి సులాబ్ కార్మికులకు ఈపీఎఫ్, ఈఎస్ఐ, బోనస్ చెల్లించాలన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సీఎంపిఎఫ్ వివరాలను అన్‌లైన్ బుక్స్ ఇవ్వాలని లేనియెడల డిమాండ్ల సాధన కోసం దశాల వారి ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు జాటోత్ దేశాయ్‌నాయక్, డి.లక్ష్మి, జి. రాము, ఏ. రమేష్, ఏ. వెంకటేష్, సతీష్, శీను, నీలమ్మ, కె. లలిత, వి .లక్ష్మి, కే. లక్ష్మి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## 16న జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :**సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 16న ఉదయం 10.30 గంటలకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం జరగనుందని డీఆర్డీఓ సాయాగౌడ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులచే వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై దిశ సమావేశంలో చర్చించడం జరుగుతుందని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

# రక్షణ సూత్రాలపై నిర్లక్ష్యం వద్దు

### ఆధునాతన పద్ధతులను అలవర్చుకోవాలి డీడీఎంఎస్ అశోక్ కుమార్




**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** రక్షణ సూత్రాల అమలుపై నిర్లక్ష్య చేయవద్దని తూచ తప్పకుండా పాటించాలని డీడీఎంఎస్ అశోక్ కుమార్ ఉద్యోగులకు సూచించారు. గురువారం రాత్రి ఎన్‌సీఓఏ క్లబ్ జరిగిన 54వ జోనల్ రెస్క్యూ పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సంస్థ డైరెక్టర్స్ ఎల్‌వీ సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, తిరుమల్‌రావు, డీజీఎంఎస్ ఉమేష్ సవార్కర్, నాగేశ్వర్‌రావులతో కలిసి జ్యోతి ప్రజల్వన చేసి మాట్లాడారు. దేశంలోనే సింగరేణి అతి పెద్ద పరిశ్రమయని గుర్తు చేశారు. అలాంటి పరిశ్రమను ప్రమాద రహిత సంస్థగా తీర్చి దిద్దడం అందరు బాధ్యతగా స్వీకరించాలన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా రెస్క్యూ టీం సభ్యులకు ఎప్పటికప్పుడు ఆధునాత పద్దతిలో శిక్షణనందించాలని సూచించారు. శిక్షణతోనే రెస్క్యూ సభ్యులలో నైపుణ్యం పెరుగుతుం దని తెలిపారు. శిక్షణలో ఎంత కష్టపడితే అంత మంచి ఫలితాలు వస్తాయని సూచించారు. రెస్క్యూ పోటీల్లో ఓటమి చెందిన టీములు నిరుత్సహపడకుండా మరియు ఉత్సహంతో ముందుకు సాగాలని సూచించారు. డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... రెస్క్యూలో సమూల మార్పులు తీసుకవచ్చి పటిష్టపరిచే దిశగా యాజమాన్యం చర్యలు చేపడుతు న్నదన్నారు. ఈసారి రెండు మహిళల జట్లు ఈ రెస్క్యూ పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఆనంతరం చిన్నారులు, మహి ళలలు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్ నాయకులు వి.సీతా రామయ్య, గడ్డం కృష్ణ, అధికారుల సంఘం అధ్యక్షులు నర్సింహులు, జీఎంలు బండి వెంకటయ్య లలిత్ కుమార్,నాగేశ్వర్ రావు, సేఫ్టి జీఎం చింతల శ్రీనివాస్, రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, ఏరియా సేఫ్టి అధికారి సంతోష్ కుమార్, అధికారులు జీ. రాజేందర్ రెడ్డి, తిరుపతి, జక్కుల కిషన్ రావు, డీజీఎం (ప) పీ. అరవిందరావు, సీనియర్ పీఓ ఎస్. సాధన్, వివిధ యూనియన్ నాయకులు ఎల్. తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ముగిసిన 69వ ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 12 (జనం సాక్షి):**జమ్మికుంట పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహిస్తున్న 69వ ఎస్ జి ఎఫ్ పోటీలు మూడు రోజులు ఉత్సాహంగా కొనసాగాయి.శుక్రవారం రోజున ఎస్ జి ఎఫ్ క్లోజింగ్ సెర్మనీ నిర్వహించగా గెలుపొందిన జట్లకు ఎంఈఓ హేమలత బహుమతులు అందిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ సీఐ.రామ కృష్ణగౌడ్ హాజరై మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వం ,మానసిక ఉల్లాసం,విద్యార్థులకు ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ పోటీలలో విద్యోదయ,సెయింట్ థామస్,లోటస్ పాండ్ ,జడ్.పి.హెచ్.ఎస్ కోరపల్లి,బాయ్స్ హై స్కూల్, జెడ్పి.హెచ్.ఎస్ వావిలాల,సోషల్ వెల్ఫేర్ పాఠశాలల నుండి 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అండర్ 14 విభాగంలో వాలీబాల్ మొదటి స్థానంలో జడ్.పి.హెచ్.ఎస్ కోరపల్లి, రెండో స్థానంలో సెయింట్ థామస్, అండర్ 17 వాలీబాల్ జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ మొదటి స్థానం, రెండవ స్థానంలో సోషల్ వెల్ఫేర్, అండర్ 14, 17 ఖో ఖో లో మొదటి స్థానంలో సోషల్ వెల్ఫేర్, రెండో స్థానంలో జడ్పీహెచ్‌ఎస్ కోరపల్లి విద్యార్థులు నిలిచారు. అండర్ 14 కబడ్డీ మొదటి స్థానంలో సెయింట్ థామస్, రెండవ స్థానంలో సోషల్ వెల్ఫేర్, అండర్ 17 కబడ్డీ మొదటి స్థానంలో విద్యోదయ, రెండో స్థానంలో జడ్.పి.హెచ్.ఎస్ కొరపల్లి నిలిచాయి.గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్టు మండల ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీలత తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, కోరపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిడి రేణుక, వివిధ పాఠశాల పీటీలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలోని పాఠశాలకు ఆటల సామాగ్రి అందజేత



**బోధన్, సెప్టెంబర్ 12 ( జనంసాక్షి ) :** భవానిపేట్ మండల ప్రాథమిక పాఠశాలకు పల్లెంపాటి సీతమ్మ, జగన్మోహన్ రావు జ్ఞాపకార్థం పల్లెంపాటి కృష్ణ ప్రసాద్ 65 వేల విలువగల ఆటల వస్తువులు, సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగయ్య మాట్లాడుతూ, గ్రామీణ విద్యార్థులలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడానికి ఆటల సామాగ్రి ఎంతో అవసరమన్నారు. పల్లెంపాటి కుటుంబం చూపిన ఉదారత ఇతరులకు స్ఫూర్తిదాయకమని, పాఠశాల అభివృద్ధి కోసం ప్రతీ ఒక్కరూ ఇలాగే ముందుకు రావాలన్నారు. మండల విద్యాధికారి నాగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ సందర్భంగా పల్లెంపాటి కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్ర ఫౌండేషన్ అధినేత నవీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కార్తీక్, గ్రామ పెద్దలు, పల్లెంపాటి కుటుంబ సభ్యులు, యువకులు భూమేష్, రాజు, గంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ క్లాసులను ప్రారంభించిన కేకే మహేందర్ రెడ్డి

**ముస్తాబాద్ సెప్టెంబర్12( జనం సాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని నామాపూర్ మోడల్ స్కూల్లో డిజిటల్ క్లాసులు ప్రారంభించిన సిరిసిల్ల నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహే ందర్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్లో కూడా కార్పొరేట్ స్థాయి విద్యను ప్రభుత్వ ఉపాధ్యాయులు అందిస్తున్నారు. పేద పిల్లల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం డిజిటల్ క్లాసులు అందిస్తుంది ఇలాంటి విద్యను విద్యార్థులు సభ్యులను చేసుకోవాలి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమ ంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సప్న, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, శిశు సం శాఖ జిల్లా అధికారి లక్ష్యం రాజ్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లా బాల్ రెడ్డి, పోతుల వ్యవసాయం మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు, వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, ఎంపీడీవో లచ్చులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# బాన్సువాడలో బీజేపీ సమావేశం



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బాన్సువాడ పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి మాట్లాడుతూ.సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినం, మరియు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం, స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి మరియు సెప్టెంబర్ 17 మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా ఉదయం బాన్సువాడ అయ్యప్ప మందిరంలో మోడీ పేరున అర్చన కార్యక్రమం నిర్వహించి, తర్వాత మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ రక్తదాన శిబిరంలో యువజన సంఘ నాయకులు, యువకులు, ప్రజలు, నరేంద్ర మోడీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. సెప్టెంబర్ 18న స్వచ్ఛభారత్ పేరిట బాన్సువాడ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ను శుభ్రం చేయాలని నిర్ణయించడం జరిగిందని, దీంతో అధిక సంఖ్యలో బిజెపి అభిమానులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బిజెపి రూరల్ అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, శంకర్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్, గుడుగుడ్ల అనిల్, మాజీ మండల అధ్యక్షులు సాయి బాబా. బిజెపి నాయకులు కొండను గంగారాం, సిద్ది బాలరాజ్, అశ్విన్, విశాల్, పాశం భాస్కర్ రెడ్డి, నాగరాజ్, సాయి రెడ్డి, దత్తు, లక్ష్మణ్, హనుమాన్లు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ



**ముత్తారం సెప్టెంబర్ 11(జనంసాక్షి)**ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన ఓసిపి 2సింగరేణి ఉద్యోగి విరగోని సంతోష్ కు మార్తె వర్షిణి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం రోజున గ్రామం లోని నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలకు అయ్యే ఖర్చుతో నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడం మాకు చాలా ఆనందంగా ఉందన్నారు. జన్మదిన వేడుకలు అనేది కేవలం సంబరాలకే ఉపయోగించకుండా సహాయం చేయడా నికి మంచి అవకాశం దొరకడం సంతోషంగా ఉంటుందని పేర్కొన్నారు. నిరుపేదలకు అండగా నిలిచిన నిర్వాహకులను ప్రజలు గ్రామస్తులు నాయకులు పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మికుడు దుండే రాజేందర్,బోయినపల్లి శ్రీకాంత్ రావు,బూడిగే క్రాంతి, గండిశ్రీనివాస్,మండ సురేష్, అంబటి చిరంజీవి,బొడ్డు వినయ్,సతీష్,ప్రదీప్,గొర్ల కుమార్ తోపాటు తదితరులు పాల్గొన్నారు,

## సుందరం ఫౌండేషన్ చేయూత



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాకమాన్ పూర్ మండలం స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని ఇస్లాం నగర్ లో నివసిస్తున్న తండ్రిని కోల్పోయిన ముస్లిం యువతి జేబా వివాహానికి 2,564 ఆర్థిక సాయంతో పాటు, ఓల్డ్ ఎస్సీ కాలనీలోని పేద కుటుంబానికి చెందిన వేల్పుల రాజమ్మ 70సం.రాలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి 25 కేజీల బియ్యం మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి సహకారంతో ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చెన్నోజు చంద్రశేఖర్ కన్నూరి నగేష్, దేవునూరి చంద్రమౌళి, ఖాజా పాషా, తాజ్, మఖ్బూల్, సుద్దాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ

**మంథని, (జనంసాక్షి) :** ఆర్జీ త్రి ఏరియా లోనీ ఓసిపీ –2 లో పనిచేస్తున్న విరగొని సంతోష్ కూతురు వర్షిణి పుట్టిన రోజు సందర్భంగా ముచ్చుపేట గ్రామనికి చెందిన రెండు నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ.. పిల్లలకు సహాయం చేయడం నేర్పడం అంటే, మానవత్వానికి విత్తనం నాటడామే కాబట్టి ప్రస్తుత సమాజంలో పిల్లలను సేవ కార్యక్రమంలో పాల్గొనేలా చేయాలని తెలిపారు. అలాగే చేసేది చిన్న సహాయం అయినప్పటికీ పేద కుటుంబానికి చాలా పెద్ద సహాయంగా ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు బుడిగే క్రాంతి, మండ సురేష్,అంబటి చిరంజీవి, గాందీ శ్రీనివాస్, శ్రీకాంత్ రావు సతీష్, ప్రదీప్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## దుర్గ మాత అర్ధ మండల దీక్ష స్వీకరణ



**మెట్ పల్లి, సెప్టెంబర్12,(జనం సాక్షి)**మెట్ పల్లి త్రిశక్తి దేవాలయంలో శరన్నవరాత్రులు పురస్కరించుకొని శుక్రవారం మాత అను గ్రహం పొందగోరి భక్తులు దుర్గామాత అర్ధమండల దీక్ష స్వీకరణ చేసుకోవడం జరిగింది.పురోహితులు విధమౌళి శర్మ దీక్ష మాలలు వేదమంత్రాలతో వేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ధ్యావనపల్లి రాజారాం ఏషా వేణి గణేష్ ధ్యావనపల్లి గణేష్ దుర్గాప్రసాద్ జిందం సాయి అన్నం శివ యశ్వంత్ ఉడుత శ్రీనివాస్ పురోహితులు మనోజ్ తివారితదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలో శనివారం విద్యుత్ సరాఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎన్. పి. డి. సి. ఎల్. ఏ ఈ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు కమాన్ పూర్, రొంపికుంట గ్రామాల్లోని సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. దీంతో మండల కేంద్రంతో పాటు జూలపల్లి గుండారం ,పెంచికలపేట ,నాగారం పేరా పల్లి, రొంపి కుంట, రాజాపూర్, గొల్లపల్లి, సిద్ది పల్లె తదితర గ్రామాల్లో విద్యుత్ కు రెండు గంటలపాటు అంతరాయం ఏర్పడడం ఉందని దీనికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఈ నెల 15న తహాశీల్దార్ కార్యాలయం ముట్టడి విజయవంతం చేద్దాం: ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి పుట్ట రవి



ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 12, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని వెంకటాపూర్ గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో శుక్రవారం ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి పుట్ట రవి పెన్షన్దారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. రవి మాట్లాడుతూ వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడి కార్మికులు, గీతా కార్మికులు, చేనేత కార్మికులు, రక్తహీనత బాధపడుతున్న బాధితులు, కొత్తగా అర్హత ఉండి అప్లై చేసుకొని రానివారు సమస్త పెన్సన్దారులందదూ ఈ నెల 15న సోమవారం రోజున జిల్లాలో ఉన్న అన్ని మండల కేంద్రాలలో మందకృష్ణ పిలుపుమేరకు తహాశీల్దార్ కార్యాలయమును ముట్టడి చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేయుత పింఛన్ధారులకు 4 వేలు, వికలాంగులకు 6 వేల, రక్తహీనతతో బాధపడుతున్న వారికి 15 వేల రూపాయలు ఇస్తానని మేనిఫెస్టో పెట్టిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం 21 నెలలు అవుతున్న పెన్షన్లు పెంచ లేదాన్నరు. కొత్తగా పెన్షన్లకు అప్లై చేసుకన్న వారికి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగనే 15 వ పెద్ద ఎత్తున మండల కేంద్రాల్లో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు కదిలి వచ్చి సమస్త పెన్షన్దారులు అందరు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ శోభారాణి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అందే సామ్యూలు పాల్గొన్నారు.

## మీలాద్ ఉన్ నభీ వేడుకల ర్యాలీ, ప్రత్యేక్య ప్రార్ధనలు



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 12, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మం డల కేంద్రంలో, బొప్పాపూర్, గొల్లపల్లి గ్రామాలలో మీలాద్ ఉన్ నభీ సందర్భంగా మహ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలలో భాగంగా శుక్రవారం ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలలో మసీదులలో మత గురువులు మహ్మద్ ప్రవక్త దేవుడి ఆజ్ఞ ప్రకారం ప్రపంచ శాంతిని ఆకాంక్షించడం జరిగిందన్నారు. కులం, మతం అంటూ మానవులు జీవించరాదని, సాటి మనిషికి సహాయ సహకారాలు అందించడమే మానవ ధర్మమని ప్రవక్త ప్రజలకు సూచించడం జరిగిందన్నారు. మానవవాలి జీవన శైలి, చెడు మార్గాలను విడి, మంచి మార్గాలలో ఎలా ఉండాలనే దానిపై మహ్మద్ ప్రవక్త రచించిన ప్రవచనలను వినిపించారు. పేదలకు దాన, ధర్మాలు చేయాలని, రోగులను పరామర్శించి వారికి సహాయం అందించాలన్నారు. వరకట్నం, మద్యం, జూదం, వ్యభిచారం మహ పాపంమని అలాంటి వారికి మోక్షం ఉండదన్నారు. ప్రతి మానవుడు మహ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో నడువాలని మత గురువులు బోధించారు. అనంతరం నిర్వహించిన ర్యాలీలో ఎల్లారెడ్డిపేట జామే మసీద్ కమిటీ అధ్యక్షులు జహంగీర్, బొప్పాపూర్ గ్రామ అధ్యక్షులు ఇర్ఫాన్, చాంద్ పాషా, డాక్టర్ అహ్మద్, లాల్ మహ్మద్, లారీ అహ్మద్, డీలర్ బాబా, తాజోద్దీన్, జాఫర్, షాఫియోద్దిన్, అమ్జాద్, 200 మంది పాల్గొన్నారు.

## కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా సైకిళ్ల పంపిణీ

**ముస్తాబాద్ సెప్టెంబర్ 12 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండలం కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 85 సైకిల్ పంపిణీ చేసిన భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయి గోపి .ఈ సందర్భంగా మాట్లాడుతూ సి ఎస్ ఆర్ నిధులతో ప్రధాన మంత్రి కానుక కరీంనగర్ పార్లమెంట్ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా ఉచితంగా సైకిండ్ల పంపిణీ. ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే ఉంటారనే విషయం తెలిసిందే. తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ విషయానికొచ్చే సరికి స్కూల్ వేళలు ముగిసిన తరువాత స్పెషల్ క్లాస్ లకు హాజరు కావాల్సి ఉంటుంది. దీనివల్ల పొద్దుపోయేదాకా స్కూళ్లోనే ఉండాల్సి వస్తుంది. దీనిని ద్రుష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ గారు ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేయనుండటం విశేషం. అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ రాజి రెడ్డి, ఎస్ఐ గణేష్ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ ,ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ , మహేశ్వరి జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారపు సంతోష్ రెడ్డి , జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, చిట్టినేని శ్రీనివాస్ రావు,కస్తూరి కార్తీక్ రెడ్డి,కోలా కృష్ణ,మండల బిజెపి సీనియర్, నాయకులు మీసా శంకర్,మహిళా నాయకురాలు మహేందర్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చదువుతోపాటు ఆటలు ముఖ్యం ఏఎంసి చైర్మన్ చెలుకల తిరుపతి



రుద్రంగి సెప్టెంబర్ 12 ( జనం సాక్షి)విద్యార్థులు క్రీడలల్లో ప్రతిభ కనబరచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని చదువుతోపాటు ఆటలుకూడా జీవితంలో భాగం కావాలని శుక్రవారం స్థానిక రుద్రంగి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడాకారుల సెలక్షన్స్ ప్రారంభ పోటీలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నల్లపురి రామకృష్ణ మాట్లాడుతూ... నిష్పక్షపాతంగా ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసి రుద్రంగి మండలానికి జిల్లా రాష్ట్ర స్థాయిలలో పేరు తేవాలని వ్యాయామ ఉపాధ్యాయులకు సూచించారు. సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం మాట్లాడుతూ... క్రీడలలో గెలుపు ఓటములు సహజమని,ఓటమి చెందినవారు మరింత పట్టుదలతో కృషి చేస్తే విజయం సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామిడి సమ్మిరెడ్డి, వివిధ పాఠశాలల నుండి వ్యాయామ ఉపాధ్యాయులు హనుమంతు, గౌతమి, కవిత, విజయ్ చందర్, అనిల్ పోటీలు నిర్వహించి క్రీడాకారుల ఎంపికలో పాల్గొన్నారు.మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా క్రీడలలో పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ లలో బాలబాలికలకు జూనియర్ సీనియర్ విభాగాలలో ఎంపిక చేసిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. అని మండల విద్యాధికారి తెలిపారు.

## ఉపాధి హామీ పథకంలో ఇసుకమేటల పనుల ప్రారంభం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (జనం సాక్షి) రాష్ట్ర ముఖ్యమంత్రి లింగంపేట్ మండలంలోని బురిగిద్ద తాండలో తీవ్ర వర్షాల కారణంగా పంట పొలాల్లో వచ్చిన ఇసుక మేటల వల్ల నష్టపోయిన రైతులను పరామర్శించడం జరిగింది. దీనికి సంబంధించి ప్రభుత్వ ఆదేశానుసారం లింగంపేట్ మండలంలోని బురిగిద్ద తండాలో ఇసుకమేటలకు గురైన ముగ్గురు రైతులు సబవత్ రవీందర్,, దేగవతలక్ష్మి,, కోదూరి ఆంటోనీ, పంట పొలాలలో చేరిన ఇసుకమేటలను ఉపాధి హామీ పథకంలో భూమి అభివృద్ధి పనుల క్రింద ఆ యొక్క ఇసుకమేటలను తొలగింపు కార్యక్రమము ప్రారంభించడం జరిగింది. ఇట్టి పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం సురేందర్ సందర్శించడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో లింగంపేట్ ఎంపీడీవో నరేష్, ఏపీవో నరేందర్, ఈసీ రాజ, ఎఫ్ఎ తదితరులు హాజరు కావడం జరిగింది.

## జమ్మికుంటలో ప్రథమ శ్రేణి జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటు చేయాలి



జమ్మికుంట, సెప్టెంబర్ 12 (జనం సాక్షి): జమ్మికుంటలో ప్రథమ శ్రేణి జ్యుడిషల్ మెజిస్ట్రేట్ కోర్టు సహా జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అనుమతి కొరకు హుజూరాబాద్ లో ఉన్న సెకండ్ అడిషనల్ కోర్టు ను జమ్మికుంటలో నెలకొల్పాలని హైకోర్టు న్యాయమూర్తి కరీంనగర్ జిల్లా పోర్టు పోలియో ఇన్చార్జి జడ్జి ఎన్.తుకారాం ని హైకోర్టు లో వారి చాంబర్లో జమ్మికుంట న్యాయవాదులు కలిసి మెమోరండం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట, ఇల్లంతకుంట, వీణవంక మండలంలో దాదాపు 5000 పైగా కేసులు పెండింగ్ ఉన్నాయని తెలుపుతూ, ఈ ప్రాంతవాసులు హుజురాబాద్ వరకు వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని ఇది ప్రజల ఆకాంక్ష అని, ప్రజలు, రాజకీయ నాయకులు, మేధావులు, సామాజిక వ్యక్తులు, అందరూ ఇక్కడ జమ్మికుంటలో కోర్టు నెలకొల్పాలని ఆశిస్తున్నారని జడ్జికి తెలిపారు.అలాగే హైకోర్టు న్యాయ మూర్తిని కలవడానికి సహకరించిన న్యాయవాదులు కట్టంగూరి బుచ్చిబాబు, పొన్నం అశోక్ గౌడ్, దయానందరావు, డివిల్ పందులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వంగల పవన్ కుమార్, ఏబూసి లింగారెడ్డి, పొట్లపల్లి శ్రీధర్ బాబు, నక్క సత్యనారాయణ, మొలుగూరి సదయ్య,బార్ అసోసియేషన్ హుజురాబాద్ వైస్ ప్రెసిడెంట్ నూతల శ్రీనివాస్,రావికంటి మధుబాబు, గుండ వరప్రసాద్, గూడెపు వంశీకృష్ణ,బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ పిట్టల రాజేష్,బత్తుల రాజేష్, అబ్బరవేణి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లియో క్లబ్‌లో చేరి విద్యార్థి దశలోనే సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

### లయన్ ఎస్. కోదండరామ్, జిల్లా గవర్నర్.




కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :విద్యార్థి దశలోనే కళాశాల యువతలో, పాఠశాల విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించే లక్ష్యంతో లయన్స్ ఇంటర్నేషనల్ లియో క్లబ్బులను ఏర్పాటు చేయడం హర్షదాయకమని లయన్ సింహరాజు కోదండరామ్ అన్నారు. శుక్రవారం రోజు ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన లియో క్లబ్ ఆఫ్ ఆల్ఫోర్స్ వుమెన్స్ డిగ్రీ కాలేజీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలగా ఆల్ఫోర్స్ లియో క్లబ్ అద్భుతమైన సమాజహిత కార్యక్రమాలను చేసి పౌర సమాజ ప్రశంసలను, పలు అవార్డులను పొందడం గర్వకారణమని తెలిపారు. లియో క్లబ్ నూతన కార్యవర్గంలో ప్రెసిడెంట్ కె. సహశ్రీ, సెక్రటరీ కె.తపస్విభు, కోశాధికారి ఎస్. శ్రీవిద్య లతో కూడిన 20 మంది లియో సభ్యులతో ఇన్‌స్టలేషన్‌లో భాగంగా ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ఫస్ట్ వైస్ గవర్నర్ లయన్ మోరె భద్రేశం నిర్వహించి సభ్యుల బాధ్యతలను వివరించారు. లయన్ భద్రేశం మాట్లాడుతూ... విద్యార్థులు తమ అకడెమిక్ అంశాలతో పాటు వివిధ క్లబ్బుల్లో చేరి నూతన అనుభవాలను, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కళాశాల చైర్మన్ లయన్ వి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... యువత పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి లియో సేవలు ఎంతగానో ఉపకరిస్తున్నాయని అన్నారు. కళాశాల లియో సలహాదారు లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శాతవాహన లయన్స్ క్లబ్ బాధ్యులు లయన్ ఇనుగుర్తి రమేష్ , లయన్ వి. జగదీశ్వర చారి, లయన్ డి.తిరుపతి రెడ్డి, లయన్ జి. చంద్రశేఖర్, లయన్ పి. సురేందర్, లయన్ ఎం. మహేందర్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# పంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



ముస్తాబాద్ సెప్టెంబర్ 12( జనం సాక్షి):ముస్తాబాద్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నల్ దాస్ గణేష్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులతో కలిసి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీలు ఇచ్చి గెలుపొందిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడాగ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు ప్రతినెల జీతాలు చెల్లించడం లేదన్నారు.ఆర్థిక ఇబ్బందులు తలెత్తి మా కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచుతామని, పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేలకు తగ్గకుండా చెల్లిస్తామని చెప్పడం జరిగిందన్నారు.అలాగే 10 లక్షల వరకు ప్రమాద బీమా, కల్పించి హెల్త్ కార్డులు అందిస్తామని తెలిపినట్లు గుర్తు చేశారు.మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి పాత కేటగిరీలు కొనసాగిస్తామని, గ్రామపంచాయతీ నుండి వేతనాలు కాకుండా ప్రత్యేక గ్రాండ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుండి అందిస్తామని అర్హులైన వారికి జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా అవకాశం కల్పిస్తామని హామీలు ఇచ్చి రెండు సంవత్సరాలు దా టుతున్న గ్రామ పం చాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను తుంగ లో తొక్కారని ధ్వజమె త్తారు.కనీసం ప్రతినెల వేతనాలు చెల్లించ కపోవ డం వలన కార్మికుల కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితినెలకొం దన్నారు.పంచాయతీరాజ్ శాఖ మంత్రి కార్మికుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. బతుకమ్మ, దసరా పండుగకు ముందే వేతనాలు చెల్లించాలని అధికారులను అడిగితే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.వేతనాలు వచ్చినా రాకున్నా పనులు మాత్రం చేయాలనిఅ ధికారులు, కార్యదర్శులు వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. అందుచేత మండల పరిధిలోని అన్ని గ్రామాల కార్మికులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి ఈనెల 25 తేది లోపు మాకు రావలసిన వేతనాలు చెల్లించకపోతే మరుసటి రోజు 26వ తేదీ నుండి జిల్లాలోని 12 మండలాల ఎంపీడీవో కార్యాలయాల ముందు రిలే నిరాహార దీక్షలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు లోకిని శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి పల్లటి బాబు, జల్లి లక్ష్మణ్, బదుగు బిక్షపతి,శ్రీనివాస్, రమేష్ రాజు స్వరూప మురాయిపల్లి దేవరాజు మెరుగు లక్ష్మి, జనమ్మ, చంద్రకళ,రాజు వివిధ గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ రాజ్యాధికార సదస్సును విజయవంతం చేయండి

### రిటైర్డ్ ఐఎఎస్ అధికారి టి. చిరంజీవులు



కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 12 (జనంసాక్షి): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సూర్యనగర్ ఆర్టీసీ వర్క్ షాప్ ఎదురుగా గల పద్మశాలి భవన్ లో 14 సెప్టెంబర్ ఆదివారం రోజు ఉదయం 10గంటల నుండి బీసీ మేధావుల సదస్సు నిర్వహిస్తున్నామని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన తెలిపారు. బీసీ లకు రావాల్సిన హిస్సా – ఇజ్జత్ – హుకుమత్ అనగా బీసీలకు వారి జనాభ ప్రాతిపదికన ఆర్థిక వాటా బిసి లకు సమాజంలో ఆత్మ గౌరవం బిసి లకు రాజ్యాధికారం అనే ముఖ్యమైన 3అంశాల మీద రిటైర్డ్ ఐ ఎ ఎస్ అధికారి టి. చిరంజీవులు దిశ నిర్దేశం మన కరీంనగర్ నుండి చేయనున్నారు. ఇట్టి బీసీ రాజ్యాధికార సాధన కై నిర్వహిస్తున్న సభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని మండలాల నుండి బీసీ మేధావులు, విద్య వేత్తలు, వైద్యులు, న్యాయవాదులు, కవులు, రచయితలు, కళాకారులు, వివిధ బిసి సంఘాల నేతలు, బీసీ నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో హాజరైన ఇట్టి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రం నుండి ప్రతీ ఒక్క బీసీ హాజరు కావలన్నారు.

# రాష్ట్రస్థాయి గణిత సాంస్కృతిక విజ్ఞానమేలా ప్రారంభం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (జనం సాక్షి)కామారెడ్డి పట్టణ కేంద్రంలోని శిశు మందిర్ పాఠశాలలో రాష్ట్ర స్థాయి గణిత,సాంస్కృతిక విజ్ఞాన మేళా శుక్రవారం ప్రారంభమైంది. రాష్ట్ర స్థాయి గణిత సాంస్కృతిక విజ్ఞాన మేళాను ప్రముఖ శాస్త్రవేత్త డా. పైడి ఎల్లారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ సాంస్కృతిక విలువలతో కూడిన సైన్స్ పట్ల విద్యార్థులు మక్కువ పెంచుకొని,పరిశోధనలు చేసి దేశం గర్వించేలా నిర్మాణమవ్వాలన్నారు. భారతదేశ సాంస్కృతిక పునర్వైభవం స్పృశించేలా ఎంతో మంది విద్యార్థులు తమతమ విజ్ఞానంతో నూతన పోకడలు సృష్టించాలని ఆకాంక్షించారు. జిల్లా సైన్స్ అధికారి సిద్ధరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి విజ్ఞాన మేళాకు కామారెడ్డి కేంద్రం కావడం గర్వంగా ఉందని సరస్వతీ విద్యా పీఠంలో చదువుకోవడం విద్యార్థుల అదృష్టంగా భావించాలని, ఆ విలువలతో చదువుకొని పేద కుటుంబం నుంచి ఎదిగిన శాస్త్రవేత్త ఎల్లారెడ్డియే ఆదర్శమన్నారు.ముఖ్య వక్తగా విచ్చేసిన భౌతికశాస్త్రం రిటైర్డ్ ప్రొఫెసర్, సరస్వతీ విద్యా పీఠం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాశీ విశ్వేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రపంచానికి జ్ఞానభిక్ష పెట్టిన నలంద, తక్షశిల విద్యాలయాలే భారతదేశ ఔన్నత్యాన్ని తెలియజేసాయన్నారు. 19వ శతాబ్దంలోనే గొప్ప శాస్త్రవేత్తలు రూపొందడానికి భారతీయ విద్యా విజ్ఞానమే ఆదర్శమని గుర్తు చేసారు. విద్యార్థులు సైతం నూతన విద్యా విధానంలో తమ వైజ్ఞానిక పంథాలో ఆలోచనలు చేసి ఎవ్వరికీ తీసిపోకుండా ప్రముఖమైన శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు. కామారెడ్డి లో మూడు రోజుల పాటు 12,13,14 తేదీల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు పాల్గొని సృజనాత్మకత తో కూడిన ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన గణిత,సాంస్కృతిక ప్రాజెక్టులు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖు లు డా.శ్యామ్ సుందర్ రావు,కృష్ణ మాచార్య, వెంకటమ్మ,బొడ్డు శంకర్, హరిస్మరణ్ రెడ్డి, రాజారెడ్డి, రంజిత్ మోహన్, రవినాథ్ ,ప్రతాప్ గౌడ్,వి.టి లాల్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రధానాచార్యులు ,ఆచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాడి పశువులను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి కేకే



ముస్తాబాద్ సెప్టెంబర్ 12 (జనం సాక్షి):ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో నిర్వహించిన పశువుల పంపిణీ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.పాడి పశువులను సద్వినియోగం చేసుకొని పేద కుటుంబాలు ఆర్థికంగా వృద్ధి చెందాలని మహేందర్ రెడ్డి ఆకాంక్షించారు.నామాపూర్ గ్రామంలోని 15మంది ఎస్సీ లబ్ధిదారులకు ఒక్కరికి 2 చొప్పున మొత్తం 30 పాడి పశువులను పశు వైద్యాధికారులతో కలిసి శుక్రవారం కేకే మహేందర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కేకే మాట్లాడుతూ ప్రస్తుతం పంపిణీ చేసే పశువులు డెలివరి తర్వాత 12 నుంచి 15 లీటర్ల పాలు అందిస్తాయని పేర్కొన్నారు. ఎస్సీ లబ్ధిదారులకు నేడు 2 పశువులను సబ్సిడీపై అందిస్తున్నామని,వీటిని వినియోగించుకుంటూ ఆర్థికంగా ఎదగాలని, 2 పశువులను క్రమం పద్ధతిలో 10 పశువుల స్థాయికి పెంచుకోవాలనిలబ్ధిదారులకు.సూచించారు.పశువులకు సంబంధించి డైట్ చార్ట్ తెలుగులో తయారు చేసి లబ్ధిదారులకు అందించాలని పశు వైద్యాధికారిని ఆదేశించారు. నేడు 15 మంది లబ్ధిదారులకు ఇక్కరికి 2 చొప్పున 30 పశువులు పంపిణీ చేస్తున్నామని భవిష్యత్తులో ప్రతి మండల స్థాయిలో ఇటువంటి కార్యక్రమంలో నిర్వహిస్తామని తెలిపారు.హర్యానా నుంచి వచ్చిన పశువులు స్థానికంగా అలవాటు పడడానికి వారం రోజులు సమయం పడుతుందని వెల్లడించారు. సబ్సిడీతో పంపిణీ చేసిన పశువులను బయట అమ్మడానికి వీలు లేదని స్పష్టం చేశారు.ప్రతి పశువుకు భీమా సౌకర్యం కూడా కల్పించామని తెలిపారు. పశువుల ద్వారా రోజూ 2000 రూపాయల వరకు ఆదాయం లభిస్తుందన్నారు. హర్యానా పశువులను తీసుకుని రావడంతో కృషి చేసిన వెటర్నరీ అధికారులకు కేకే అభినందనలు తెలిపారు. వర్షాకాలంలో పచ్చి గడ్డి బాగా దొరుకుతుందని,వీటిని వినియోగించుకుని పశువులకు మంచి ఆహారం అందించాలన్నారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేసిన నిధులు పేద కుటుంబాలకు పశువులు పంపిణీ చేస్తున్నామన్నారు. బీమా, వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ డైరీలకు లబ్ధిదారులు పాలు పోయాలని సూచించారు. పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని, లేగ దూడలకు పాలు కొంత వదిలి లేగ దూడల పోషణ లోపాలు రాకుండా చూసుకుంటే మంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సప్న, శిశు సంక్షేమ జిల్లా అధికారి లక్ష్మణ్ రాజ్యం, పశు శాఖ జిల్లా అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, ఎంపీడీవో లచ్చులు, మార్కెట్ కమిటీ చైర్ చైర్మన్ తలారి రాణి, మండల పశు వైద్యాధికారి నిఖిల, ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల్ రెడ్డి మండలకాంగ్రెస్పార్టీనాయకులు,లబ్ధిదారులు, గ్రామ ప్రజలు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘన నివాళి



నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయం వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రమేష్ బాబు నాయకత్వంలో సిపిఎం పార్టీ అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ కార్యకర్తల తో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ అపరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి దేశంలో దోపిడీ లేని వ్యవస్థ కార్మిక వర్గ రాజ్యం ఏర్పాటు చేయడం కొరకు నిరంతరం కృషి చేశారని అందుకు విద్యార్థి దశ నుండే ప్రజా ఉద్యమాలపై పనిచేస్తూ క్రమక్రమంగా అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా, రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారని. అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించటం తో పాటు భారతదేశంలో లౌకికవాదాన్ని కాపాడటం కొరకు, ప్రజాస్వామ్యాన్ని రక్షించటం కొరకు మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా చివరి వరకు నిబద్ధత గా నిలబడటంతో పాటు బి జె పి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలో ఎండ కట్టడంలో ముందున్నారని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్లమెంట్ లోపల మరియు బయట అనేక ప్రజా ఉద్యమాలను నిర్వహించారని ఆయన తెలిపారు అదే విధంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా, నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా భారతదేశంలోని లౌకికవాద పార్టీలను ఏకం చేయటంలో ఇండియా కూటమిని ఏర్పరచటంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి పాత్ర మరువలేనిదని తెలిపారు. దేశంలో లౌకిక భావాలను కాపాడుకోవడంతోపాటు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం కొరకు ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయటం కొరకు దోపిడీ లేని వ్యవస్థను నిర్మించటం కొరకు పార్టీ శ్రేణులు కృషి చేసినప్పుడే సీతారాం ఏచూరి ఆశయాలను కాపాడబడతాయని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త పునరంకితం కావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుజాత, నగర నాయకులు అనిత, సోనీ, సంగీత, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రియాల బీడీ కంపెనీలో నాసిరకం తంబాకు

## ఆందోళనలకు దిగిన బీడీ కార్మికులు



కోరుట్ల సెప్టెంబర్12 (జనం సాక్షి ):తాండ్రియాల బీడీ కంపెనీ వాళ్ళు బీడీలు చుట్టే మహిళా కార్మికులకు సరి అయిన బీడీల ఆకు, తంబకు వెయ్యక నాసి రకం తంబాకు, ఆకు ఇస్తున్నారని దీని వలన బీడి కార్మికులు చాలా నష్ట పోతున్నామని శుక్రవారం ఆందోళనకు దిగారు అలాగే టేకదరులు సైతం ఆకు తంబా కు ఉదయం వేసే ట ప్పుడు పిటారా కంపెనీ ప్రొడక్ట్ నాసి రకం చిప్స్ ప్యాకెట్స్ స్వీట్స్ ఇస్తున్నారని అడిగితే పై నుండి హెడ్ ఆఫీస్ వారు వాటిని పంపుతున్నారని వారు సైతం చెప్తున్నారని లేదంటే వచ్చే వేతనం లో కట్ చేస్తామని చెప్తున్నారని వాటిని తిని బీడీ కార్మికులు వారి పిల్లలు హాస్పిటల్ లో ఖర్చుల పాలు అయ్యి అనారోగ్యం పాలు అవుతున్నారు వీరి మీద చర్య తీసుకుని మాకు తగిన పరిష్కారం చేయాలని మహిళా బీడీ కార్మికులుస్థానిక దేశాయ్ బీడీ హెడ్ఆఫీస్ లో పెద్ద సంఖ్యలో చేశారు.

# అకాల వర్షానికి కూలిన ఇళ్ళు



వీణవంక సెప్టెంబర్ 12 (జనం సాక్షి) వీణవంక రాత్రి కురిసిన అకాల వర్షానికి ఇళ్ళు కూలగాతృటిలో తప్పిన ప్రాణా పాయం వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన చింతల లక్ష్మీ-శంకరయ్య దంపతులు వారికి ఉన్న పాత ఇంట్లో నివాసం ఉంటున్నారు.ఇటీవల కురుస్తున్న వర్షాలకు గోడలు పూర్తిగా నానాయి గురువారం రాత్రి కురిసిన అకాల భారీ వర్షానికి ఇంటి పై ఉన్న కప్పుతో పాటు సగానికి పైగా ఇళ్ళు కూలిపోయింది.ఆ సమయంలో వృద్ధ దంపతులు లక్ష్మీ-శంకరయ్య అదే ఇంట్లోనే ఉండగా రాత్రి 10 గంటల సమయంలో ఇంటి పైభాగం కూలుతున్నట్లు శబ్దం వినిపించగా వెంటనే బయటకు దంపతులు పరుగులు తీశారు.బయటకు వెళ్ళగానే ఇళ్ళు కూలిపోయిందని నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాలు పోయేవని, ఇళ్ళుకట్టుకునే స్థోమత లేక పాత ఇంట్లోనే ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.సుమారు రూ.50 వేల ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి న్యాయం చేయాలని వృద్ధ దంపతులు చింతల లక్ష్మీ-శంకరయ్య ప్రభుత్వానికి అధికారులకు వేడుకున్నారు.

# మండల ఎస్‌జిఎఫ్ క్రీడలలో మా పాఠశాల' విద్యారుల ప్రతిభ



కోరుట్ల సెప్టెంబర్12 (జనం సాక్షి ):కథలాపూర్ మండలంలో జరిగి న మండల స్థాయి ఎస్ జి ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) క్రీడా పోటీలలో "మాస్టో పాఠశాల" (మాస్టో స్కూల్) విద్యార్థులు సాధించిన విజయాలను నివేది స్తూ, తెలుగులో చేతితో రాసిన ఈ చిత్రం మండల స్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలలో మాస్టో పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడలలో మొదటి మరియు రెండవ స్థానాలను సాధించారు. విజయాలలో అండర్-17 బాలికల కబడ్డీ (మొదటి స్థానం), అండర్-17 బాలికల షాట్‌పుట్ (మొదటి స్థానం), అండర్-17 బాలుర వాలీబాల్ (రెండవ స్థానం), అండర్-17 బాలుర ఖో-ఖో (రెండవ స్థానం), అండర్-17 బాలుర షాట్‌పుట్ (రెండవ స్థానం), అండర్-14 బాలుర కబడ్డీ (రెండవ స్థానం), మరియు అండర్-14 బాలుర ఖో-ఖో (రెండవ స్థానం) ఉన్నాయి.ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్, ప్రిన్సిపాల్ ఆకుల రంజిత్, డైరెక్టర్ ఆకుల రాజేందర్, ఉపాధ్యాయులు మల్లేష్, అంబ, శారద అభినందించారు.

# బాధ్యతలు

## చేపట్టిన జిపివోలు

ముత్తారం సెప్టెంబర్ 12(జనం సాక్షి) ముత్తారం మండలం తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రోజున జిపివోలుగా అధికార బాధ్యతలు చేపట్టినట్లు తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో ఎలాంటి సమస్యలైన పరిష్కరించే దిశగా విధులు నిర్వహించాలని వారికి సూచించారు.

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథ్ రావ్ కు ఘనస్వాగతం



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 12(జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో నూతనంగా, నియామకమై తొలిసారిగా మండలం మీదుగా మంచిర్యాలకు తరలి వెళ్తున్న ఎర్రబెల్లి రగునాథ్ రావుకు , బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కూ కట్ల నాగరాజు, ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి, శాలువలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కొమ్ము తిరుపతి యాదవ్, ఎళ్లేంకి రాజు, లంక శంకర్, రఘుపతిరావ్, నాగులమల్యాల తిరుపతి, కొల్లూరి సంతోష్, కోట నాగేశ్వర్, గుడ్ల వెంకటేష్, కందునూరి కుమార్,ఎగోలపు శ్రీనివాస్, చిట్టవేని సదయ్య లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన గుజ్జుల రామకృష్ణారెడ్డి



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 12(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మున్సిపల్ 15వ వార్డు బిజెపి పార్టీ కార్యాలయం బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో, సీనియర్ బిజెపి నేత సామాజికవేత్త మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఏర్పాటుచేసిన బిజెపి పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా, ఆయనకు బిజెపి మహిళ నాయకురాలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికిన అనంతరం గుజ్జుల రామకృష్ణారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి తో కలిసి, బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి జిల్లా బిజెపి అధ్యక్షులు మీసఅర్జున్ రావు, చింతల లింగారెడ్డి,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా కార్యదర్శి చౌదరి మహేందర్ యాదవ్, ఓ బి సి జిల్లా అధ్యక్షులు చాతురాజ్ రమేష్, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, సీనియర్ నేతలు కొమ్ము తిరుపతి యాదవ్, కామణి రాజేంద్ర ప్రసాద్, చిట్టవేణి సదయ్య, కోట నాగేశ్వర్, లంక శంకర్, నారాయణస్వామి, గుడ్ల వెంకటేష్, ఎల్లంకి రాజన్న, మాటూరి లత, భాగ్యలక్ష్మి, తోపాటు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన గుజ్జుల రామకృష్ణారెడ్డిని, కర్రె సంజీవరెడ్డిని, బిజెపి నేతలను మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఘనంగా శాలువతో సత్కరించి మెమొంటోలు అందజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి. ఎంపీడీవో దివ్యదర్శనరావు



సుల్తానాబాద్,సెప్టెంబర్ 12(జనంసాక్షి) : ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతం చేయాలని ఎంపీడీవో దివ్యదర్శనరావు సూచించారు. శుక్రవార ంగర్రెపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశము ఏర్పాటు చేసి మాట్లాడుతూ,ఇండ్ల నిర్మాణం సత్వరమే ప్రారంభించి పూర్తి చేయాలని ఎప్పటికప్పుడు స్టేజ్ వారిగా డబ్బులు జమ చేయబడతాయని తెలిపారు. ఈ నెలాఖరులోగా ప్రారంభం కానీ ఇందిరమ్మ ఇండ్లు రద్దు చేస్తామన్నారు. మేస్త్రీలతో కూడా మాట్లాడి ఎక్కువ సంఖ్యలో ఇండ్లు గుత్త పట్టి ఇళ్ల నిర్మాణాన్ని ఆలస్యం చేయవద్దని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణము 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 అడుగులు మించకుండా పూర్తి చేసుకోవాలని ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించుకున్నట్లయితే ప్రభుత్వ చెల్లింపులు జరగవన్నారు. ఇట్టి సమావేశంలో 50 మంది లబ్ధిదారుల గాను,38 మంది హాజరయ్యారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు హాజరయ్యారు.

## రుద్రంగి కస్తూర్బాకు 8 లక్షల నిధులు మంజూరు



**రుద్రంగి సెప్టెంబర్ 12 (జనంసాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలకు 8 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినందుకు గాను మన ఎమ్మెల్యే శ్రీనివాస్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు విద్యార్థినీ, విద్యార్థులచే గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి మండల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల అసమర్ధతతోనే యూరియా కొరత

### స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధం

### కేంద్రం రాష్టానికి ఇవ్వాల్సిన యూరియా ఇచ్చింది



సుల్తానాబాద్,సెప్టెంబర్ 12(జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ నాయకుల అసమర్థతోనే యూరియా కొరత ఏర్పడిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందస్తు అంచనా లేదని, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బిజెపి సిద్ధంగా ఉందని, కేంద్ర ప్రభుత్వం రాష్టానికి ఇవ్వాల్సిన యూరియా ఇచ్చిందని, యూరియా లేకపోతే బ్లాక్ మార్కెట్ కు ఎలా తరులుతోందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిజెపి సీనియర్ నేత గుజ్జుల రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం రోడ్డులో గల నూతనంగా ప్రారంభించిన బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియాను సప్లై చేయడంలో ముందస్తు అంచనాలు చేయకపోవడంతోనే ఈ దుస్థితి రైతులకు ఏర్పడిందన్నారు. ఎప్పుడు ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఎమ్మెల్యేలు మంత్రులు ఏం చేస్తున్నారో అర్థం కాని అయోమయ పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని విమర్శించారు. సంవత్సరం నర కాలంలోనే కాంగ్రెస్ పార్టీపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని గుజ్జుల రామకృష్ణారెడ్డి గుర్తు చేశారు. ఇప్పటికైనా సొసైటీల వారీగా సంబంధిత అధికారులు రైతులకు యూరియా ఎంత ఇవ్వాలన్నది ముందస్తు అంచనా వేసి యూరియా కృత్రిమ కొరత సృష్టించకుండా రైతు లకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్టానికి ఇవ్వాల్సిన యూరియా ఇచ్చిందని, యూరియా లేకుంటే బ్లాక్ మార్కెట్కు యూరియా ఎలా తరులుతోందని గుజ్జుల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిజెపి పార్టీ పోటీ చేయడానికి సిద్ధంగా ఉందని, జిల్లా పరిషత్ తో పాటు మున్సిపల్ ఎంపిటిసి, జెడ్పిటిసి సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి పోటీ చేస్తుందని, పెద్దపల్లి నియోజకవర్గంలో బిజెపి బలంగా ఉందని గెలిచి తీరుతామని గుజ్జుల రామకృష్ణారెడ్డి తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికే పెద్దపల్లి నియోజకవర్గంలోని మండలాల వారీగా కార్యకర్తల సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేసి ఆశావాహులను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా త్వరలోనే యూరియా ఉత్పత్తి ప్రారంభిస్తుందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్, బిజెపి సీనియర్ నేతలు మీసా అర్జున్ రావు, చింతల లింగారెడ్డి, నారాయణస్వామి, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్,ఓబీసీ జిల్లా అధ్యక్షులు చాత్రాజ్ రమేష్, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు చిట్టవేణి సదయ్య, కామని రాజేంద్రప్రసాద్, కోట నాగేశ్వర్, గుడ్ల వెంకటేష్, మాటూరి లత, భాగ్యలక్ష్మి తో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని

### ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నిరసన



బోధన్, సెప్టెంబర్ 12 ( జనంసాక్షి ) : బోధన్ మండలం బిక్నేల్లి గ్రామ పంచాయతి కార్మికులు బగారే యాదు, బగారే బాలాజీలు గురువారం సిద్దాపూర్ సమీపంలో ట్రాక్టర్ పై విద్యుత్ స్థంబాలు తీసుకెళ్తు మృతి చెందిన సంఘటన ఇరు కుటుంబాలలో విషాదం నింపింది. దాంతో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ సీఐటీయూ, సీపీఐ(ఎంఎల్), ఏఐకేఎంఎస్, టీయూసీఐ, ఐఎఫ్టీయూ తదితర కార్మికసంఘాల నాయకులు, గ్రామ పంచాయతీ కార్మికులు శుక్రవారం బోధన్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో మార్చురీ వద్ద చేరుకుని నిరసన చేపట్టి బాధిత కుటుంబాలతో బైఠాయించారు. ఈ సంధర్భంగ సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ కార్మికులను కార్యదర్శి విద్యుత్ స్తంభాలను తీసుకురావడానికి పంపడం వలన ఈ ఘటన జరిగిందని దీనికి పంచాయతీ కార్యదర్శి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు 50 లక్షల ఎక్స్ గ్రేషియా, రెండు ఎకరాల భూమి లేదా ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ రూమ్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శి పారిశుద్ధ కార్మికులను ఇష్టరీతిన వాడుకోవడం సమంజసం కాదని అతనిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన చేస్తున్న క్రమంలో వర్షం ప్రారంభమైన కూడా బాధిత కుటుంబీకులు, కార్మిక సంఘాల నాయకులు వర్షంలోనూ గంటపాటు నిరసన కొనసాగించారు. దాంతో బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ, రూరల్ సిఐ విజయ్ బాబు సంఘటన స్థలానికి చేరుకుని నిరసన చేస్తున్న వారిని నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. తమ వద్దకు సబ్ కలెక్టర్ వచ్చి పూర్తి హామీ రాతపూర్వకంగా ఇస్తేనే ఆందోళన విరమిస్తామని కార్మిక సంఘాల నాయకులు, బాధిత కుటుంబాలు పట్టుపట్టారు. దాంతో బోధన్ తహసిల్దార్ కు సమాచారం ఇవ్వగా తహసిల్దార్ విఠల్ నిరసనకారుల వద్దకు వచ్చి వారి డిమాండ్లను తెలుసుకున్నారు. ప్రభుత్వం తరపున రావలసిన నష్టపరిహారం అందిస్తామని, మృతుడు బాలాజీ మల్టీ పర్పస్ వర్కర్ గా నమోదయి ఉన్నాడని, యాదు తాత్కాలిక కార్మికుడిగా ఉన్నాడని ఎంపీడీవో మధుకర్ పేర్కొన్న బాధిత కుటుంబ సభ్యులు ఆగ్రహించారు. దీంతో



ఇద్దరికీ కూడా సమన్యాయం చేయాలని బాధిత కుటుంబాలు అధికారులను విన్నవించారు. అయితే తాత్కాలిక వర్కర్ గా పనిచేసిన మృతుడు యాదుకు బోధన్ పట్టణంలో రెండు ప్లాట్లను మృతుడు బాలాజీ కుటుంబానికి ఒక్క ఫ్లాట్ మంజూరు చేస్తామని, అలాగే ఇందిరమ్మ ఇంటిని నిర్మించి ఇస్తామని, ఆర్థికపరమైన సహాయం చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదిస్తామని తహసీల్దార్ విట్టల్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేయగా ఆమెతో జిల్లా పంచాయతీ అధికారి ఫోన్లో మాట్లాడి ఆయన సస్పెండ్ ను తక్షణమే అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాలను హాస్పిటల్ వద్ద పరామర్శిం చడానికి పలు రాజకీయ పార్టీల నాయకులు తరలివచ్చారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని అధికార పార్టీ నాయకులు సంప్రదించి వివరాలు చెప్పగా బాధితులకు పూర్తి న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ శంకర్ గౌడ్, నాగేశ్వరరావు, నన్నేసాబ్, జంగం గంగాధర్, సిపిఐ (ఎంఎల్) నాయకులు మల్లేష్, ఏఐకేఎంఎస్ నాయకులు సీతారాం, ఐఎఫ్టియు నాయకులు పోశెట్టి, టియుసిఐ నాయకులు సుధాకర్, ,గ్రామపంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షులు సాగర్, పోశెట్టి , పలు రాజేశ్వరి నజీర్ సాయిలు అర్బాస్ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# బొగ్గు పరిశ్రమల పరిరక్షణ..కార్మిక హక్కుల సాధన కోసమే ధర్నా




**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** సింగరేణి బొగ్గు పరిశ్రమల పరిరక్షణ-కార్మిక హక్కుల సాధన కోసమే ఆర్జీ-2 జీఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగిందని బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య పేర్కొన్నారు. దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమల, సింగరేణి పరిశ్రమ పరిరక్షణ- హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్త ఆందోళన/ప్రజా ఆందోళన కార్యక్రమాలు జులై 23 నుండి సెప్టెంబర్ 17 వరకు నిర్ణయం తీసుకుందన్నారు. దీనిలో భాగంగా శుక్రవారం ఆర్జీ-2 జీఎం ధర్నా నిర్వహించి మాట్లాడారు. కార్మికులను కాంట్రాక్ట్ కార్మికులను ప్రభావిత గ్రామాల ప్రజలను చైతన్య పరుస్తూ దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు పరిశ్రమల సింగరేణి సమస్యలను పరిష్కారం కొరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యాజమాన్యాలు పరిశ్రమల ప్రగతి నూతన బొగ్గు బావుల ఏర్పాటు, కార్మికుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో ఉత్పత్తి 70 శాతం కాంట్రాక్ట్ ఓవర్ బర్డెన్, బొగ్గు ఉత్పత్తి కాంట్రాక్టర్ల ద్వారా తీయడం పరిశ్రమకు కార్మికులకు పురోగతి ప్రగతి ఉండదని 50శాతం పర్మనెంట్ కార్మికుల ద్వారా భూ సంపద తీయుటకు యాజమా న్యాలు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన విద్యుత్తు బొగ్గు బకాయిలు రూ. 42,739 కోట్లు వెంటనే చెల్లించాలని, బొగ్గు ఉత్పత్తిలో 50 శాతం పర్మనెంట్ కార్మికుల ద్వారా తీయాలని, సంస్థ పరంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి వచ్చిన వాస్తవ లాభాలపైన 40 శాతం వాట వెంటనే చెల్లింపు తేదీని ప్రకటించి పంపిణీ చేయాలన్నారు. కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి సంస్థలు పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలన్నారు. సింగరేణి వ్యాప్తంగా కార్మికుల మెరుగైన వైద్యం కొరకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ని ఏర్పాటు చేయాలని, సింగరేణి కార్మికులకు ప్రతి కార్మికునికి 250 గజాల భూమి, 50 లక్షల వడ్డీ లేని రుణం సంతింటి పథకం అమలు చేయాలన్నారు. ఈ మహాధర్నా కార్యక్రమంలో నాయకులు వడ్డేపల్లి కుమారస్వామి, గట్టు శ్రీనివాస్, తుంగ జనార్ధన్, ఆకుల హరిణ్, నూతి శ్రీమన్నారాయణ, యాదగిరి నరేష్, చల్ల మల్లారెడ్డి, అబ్బోజి శివాజీ, ముత్యాల బాలయ్య, పరికిపండ్ల మొగిలి, గాలిపెల్లి తిరుపతి, గాజుల వెంకటస్వామి, నీలం రవి, దొంగల కుమార్, ఇరువురాల రవి, ముదాం సత్తయ్య, బండారి శ్యాంసుందర్, చెన్నూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన వొడితల ప్రణవ్



**హుజురాబాద్, సెప్టెంబర్ 12 ( జనం సాక్షి)**గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి హుజూరాబాద్ పట్టణంలోని పలు కాలనీల్లో వరద చుట్టుముట్టిందని,దానికి తగ్గట్టుగా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని,త్వరలోనే హుజూరాబాద్ నాలాలపై బ్లూ ప్రింట్ తయారు చేసి పరిష్కారానికి కృషి చేస్తామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం ఉదయం నుండే గాంధీ నగర్,బుడగ జంగాల కాలనీ,మామిండ్లవాడ,గ్యాస్ గోదాం ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఆయన పర్యటించారు.ప్రాంతాల్లో పర్యటిస్తున్న క్రమంలో పలువురు వార్డుల్లో నెలకొన్న సమస్యలను దృష్టికి తీసుకురాగా,వాటిని అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని, వరద సమస్యపై శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలను సిద్ధం చేసేలా కలెక్టర్ తో మాట్లాడామని అన్నారు.గురువారం రాత్రి నుండే అధికారులకు సూచనలు చేశామని,ముందస్తు చర్యలో భాగంగా ఓ ఫంక్షన్ హాల్ లో లోతట్టు ప్రాంతాలవారిని తరలించే విధంగా సమాయత్తం చేసేలా అధికారులను,కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరామని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ కమిషనర్ సమ్మయ్య,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 108లోనే ప్రసవం



**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** 108 అంబులెన్స్ లో మహిళ ప్రసవించినట్లు ఈఎంటీ గంగారాం తెలిపారు. పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి తండాకు చెందిన మహిళకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. పిట్లం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా రక్తం తక్కువగా ఉందని బాన్సువాడ ఆసుపత్రికి రిఫర్ చేశారు. బాన్సువాడకు తీసుకువెళ్తుండగా మార్గమధ్యంలో రాంపూర్ వద్ద ఆడబిడ్డకు జన్మనిచ్చిందని ఈఎంటీ గంగారాం తెలిపారు. ఇందులో పైలెట్ నెహ్రూ, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## కరాటే పోటీల్లో జోనల్ స్థాయికి ఎంపికైన విద్యార్థిని



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమా న్ పూర్ మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశా లలో 10వ తర గతి చదువుతున్న శ్రీ శ్రావ్య అనే విద్యార్థిని గోదావరి ఖనిలో జరిగిన స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ లో కరాటే విభాగ ంలో అత్యుత్తమ ప్రతిభ కనబ రిచి జోనల్ స్థాయికి ఎంపి క అ య్యిందని పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్ తెలిపా రు. విద్యార్జిని ఎంపిక పట్ల పి.డి. రేణుక, ఎస్.ఏ. రమే ష్, ఉపాధ్యాయులు, కరాటే మాస్ట ర్ కుక్క సతీష్ హర్షం వ్యక్తం చేశారు.

## ముస్తాబాద్ తహశీల్దార్ గా రాంచందర్

**ముస్తాబాద్ సెప్టెంబర్ 12 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండల తాసిల్దార్ గా రామచందర్ పదవి బాధ్యతలు చేపట్టారు ఇక్కడ పనిచేసిన తాసిల్దార్ సురేష్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళగా అక్కడ పనిచేసిన రామచందర్ ముస్తాబాద్ కు బదిలీపై వచ్చారు ఈ సందర్భంగా నూతన తాసిల్దార్ రామచందర్ మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తా రైతులు గాని సామాన్య ప్రజలు గాని ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తానని అన్నారు



## సినీనటి మంచు లక్ష్మీని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని ఎమ్మెల్యే మంత్రి శ్రీధర్ బాబు క్యాంప్ ఆఫీస్ కు చారిటీ కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన సినీనటి మంచు లక్ష్మి ప్రసన్న ను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, కమాన్ పూర్ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆమెను వారు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన పర్శ హన్మాండ్లు



**గంభీరావుపేట సెప్టెంబర్ 12(జనం సాక్షి):**గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కుక్కునూరీ నర్సవ్వ మరియు జోగు రాములు ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను శుక్రవారం రోజున బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు పరామర్శించారు, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు, పర్శ హన్మాండ్లు వెంట నాయకులు ఎలుక రాజు, డైరెక్టర్ అజీమ్, బట్టు ప్రవీణ్, జోగు రాజయ్య, నరసయ్య, రాజు ,నారాయణ, రాజనర్సు ,నరసింహులు సంతోష్ తదితరులు ఉన్నారు.

## సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### ఉత్తమ ఉపాధ్యాయురాలు గంగామణి కి సన్మానం

### భాజపా సీనియర్ నాయకులు గుజ్జె గంగాధర్



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 12,(జనం సాక్షి)**విజ్ఞానాన్ని పంచుతూ సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గుజ్జె గంగాధర్ అన్నారు.శుక్రవారం మండలం లోని వేములకుర్తి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల(బండమిది బడి) ఆవరణలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగమణి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికై ప్రశంస పత్రం పొందారు. ఈ మేరకు ఎర్పాటు చేసిన సన్మాణ కార్యక్రమంలో గ్రామనాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో ఉత్తమ ఉపాధ్యాయురాలును శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు చేసిన సేవలను గుర్తించారు. విద్యార్థులు అభివృద్ధి కోసం పాటుపడుతున్న సిబ్బంది తీరును అభినందించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు మిఠాయిల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెల్లి గంగారెడ్డి,బిజెపి నాయకులు మాలేపు శ్రీనివాస్, కోటగిరి వెంకటస్వామి,కాంగ్రెస్ నాయకులు పుప్పాల నాగేష్, శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు గుమ్మల అరవింద్, అప్పని అనిల్ ,చింతం వెంకటేష్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్లో ఈ నెల 19 నుంచి జరిగే ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరించిన వొడితల ప్రణవ్



**హుజురాబాద్, సెప్టెంబర్ 12 ( జనం సాక్షి ) :**హుజురాబాద్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్లో జరిగే ఫోటో ఎక్స్పో పోస్టర్ ను శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆవిష్కరించారు. ప్రతి సంవత్సరం నూతనంగా సరికొత్త టెక్నాలజీతో లాంచ్ అయ్యే కెమెరాలను ఫోటో ఎక్స్పోలో ప్రదర్శిస్తారు. కొత్తగా వచ్చిన ఏఐ టూల్స్ కు సంబంధించి వర్క్ షాప్ తో పాటు డిజిటల్ వీడియో మిక్సింగ్ టెక్నాలజీలను అప్డేట్ వర్షన్ లో ఫోటో ఎక్స్పో ఫోటోగ్రాఫర్లకు అవగాహన కల్పిస్తారు ఇట్టి ఎక్స్పో ఈనెల 19, 20 21 తేదీలలో హైదరాబాదులో జరుగుతుంది. ఫోటో ఎక్స్పో కి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫోటోగ్రాఫర్లు నూతన మెలకువలను నేర్చుకుంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తలకొక్కుల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి దూలం చిరంజీవి, కోశాధికారి మధుకర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాచర్ల రాజు గౌడ్, ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్ ఆలీ, ఎడ్ల కుమారస్వామితో పాటు కోయడ శ్రీశైలం, వెంకటయ్య, రమేష్, శ్రీనివాస్ పాష తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే

- కౌశిక్ రెడ్డి స్థాయికి మించి మాట్లాడుతున్నారు
- బీజేపీ, బీఆర్ఎస్ ములాఖాత్ పై బీజేపీ ఎంపీ సీఎం రమేష్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం




**హుజురాబాద్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** బీజేపీ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి అంతర్గతంగా ఒప్పందం ఉందని ఇది సాక్షాత్తూ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కవిత బహిరంగంగా చెప్పిందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... హుజురాబాద్ శాసనసభ్యుడు కౌశిక్ రెడ్డి అసత్య ఆరోపణలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని,కవిత లిక్కర్ స్కాం కేసులో బిజెపి ఎంపీ సీఎం రమేష్ ఇంటికి కేటీఆర్ వెళ్లి బిఆర్ఎస్ పార్టీని బిజెపిలో విలీనం చేయడానికి సుముఖంగా ఉన్నట్లు చెప్పారని మీడియా సాక్ష్యంగా తెలిపారని,దానికి ఇంత వరకు బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పలేకపోయారని అన్నారు.ఎదుటి వారి గురించి మాట్లాడే ముందు తమ గురించి ఆలోచించుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం స్కాంలు,అవినీతి చేస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంతో పేదలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు.

**వసూళ్లకు పాల్పడే చరిత్ర కౌశిక్ రెడ్డిది-ప్రణవ్**

వసూళ్లకు పాల్పడే చరిత్ర ఎవరిదో హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసునని,కాంగ్రెస్ పార్టీ నాయకులు చెల్పూర్ మహేందర్, మహిపాల్ రెడ్డి దగ్గర ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేసింది అందరికి తెలుసని,ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ మండిపడ్డారు. ఆరోపణలు చేయడం దాన్నుంచి తప్పించుకోవడం కౌశిక్ రెడ్డికి బాగా తెలుసునని,హుజురాబాద్ ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు.

**హుజూరాబాద్ లో యూరియా కొరత లేకుండా చూస్తున్నాం- ప్రణవ్**

యూరియా కొరత నియోజకవ్యాప్తంగా లేకుండా చూస్తున్నామని,రైతులెవరూ అధైర్యపడవద్దని ఇప్పటికే రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జరిపిన సమీక్ష సమావేశంలో యూరియా పై నివేదికలు అందజేశామని, యూరియా సరఫరా కేంద్రం నుండి రావాలని ఆది బీజేపీ ఎంపీలే చెప్పారని ఆది కూడా తెలియకుండా కౌశిక్ రెడ్డి మాట్లాడుతున్నాడని ఇది కౌశిక్ రెడ్డి రాజకీయ అవివేకతనానికి నిదర్శనమని అన్నారు.అన్ని మండలాల వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి యూరియా కొరత తగ్గించే విధంగా చూస్తున్నామని అన్నారు.

# ఎం.ఎం.పీ.టీ.ఎఫ్ అమలుకు సహకారమందిస్తాం

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

ఈ కార్యక్రమంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలోని సిరికొండ, ధర్పల్లి మండలాలను ఎంపిక చేయడానికి గల కారణాలు, ఎంఎంపీటీఎఫ్ ను అమలు చేస్తున్న విధానం, యూఎన్ఓ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందించే తోడ్పాటు తదితర అంశాలపై చర్చించారు. జిల్లాలో వలసదారులు, దుర్బల కుటుంబాల స్థితిగతులలో మార్పును తేవాలనే సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలయ్యేలా జిల్లా యంత్రాంగం ద్వారా పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. పూర్తి పారదర్శకంగా ఈ ప్రాజెక్టు అమలయ్యేలా చూస్తామని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు, డీపీఆర్ఓ ఎన్.పద్మశ్రీ, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, డీడబ్ల్యుఓ రసూల్ బీ, డీపీఓ శ్రీనివాస్, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు రోహిత్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి మధు సూదన్, కార్మిక శాఖ అధికారి యాదయ్య, యూఎన్ఓ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపేట్ ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 12 జనంసాక్షి**

ముహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలను మండల కేంద్రంలో ముస్లీం సోదరులు శుక్రవారం భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు.ముహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు శుక్రవారం మండల కేంద్రంలోనీ హైదరాబాద్ బోధన్ ప్రధాన రహదారిపై బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముస్లీం మత పెద్దలు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.





# ముగిసిన విద్యాశాఖ క్రీడలు

**మెట్ పల్లి, సెప్టెంబర్ 12,( జనం సాక్షి)**

విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్ జి ఎఫ్ గేమ్స్ మండలంలోని వెల్లుల్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ముగిశాయి. అండర్ 14,17 బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలతోపాటు కబడ్డీ కోకో వాలీబాల్ పోటీలను నిర్వహించగా ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాధికారి చంద్రశేఖర్ మెడల్స్ కప్స్ అందించారు. ఇందులో గెలిపించిన విద్యార్థిని విద్యార్థులు జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిర్వాహకులు వ్యాయామ ఉపాధ్యాయులు కొమురయ్య జ్ఞానేశ్వర్ హరీష్, ఆల్రౌండర్ గంగాధర్, లింబగిరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సహాయ కార్యదర్శి బేతి వీరారెడ్డిని సన్మానించిన మాజీ జడ్పిటిసి

**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 12 జనంసాక్షి**



తెలంగాణ అసెంబ్లీ సహాయ కార్యదర్శిగా పదవి బాధ్యతలు చేపట్టిన బేతి వీరారెడ్డిని హైదరాబాదులోని అసెంబ్లీ చాంబర్లో కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ మండల మాజీ జెడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి వీరారెడ్డి ఎంతో కష్టపడి పని చేసే వ్యక్తి అని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి అసెంబ్లీ సహాయ కార్యదర్శిగా పదవి బాధ్యతలు కట్టబెట్టినందుకు సంతోషంగా ఉందన్నారు.

# కరీంనగర్ రూరల్ పోలీసులు నకిలీ క్రిప్టో కరెన్సీ కేసులో మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్ అరెస్ట్

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**




క్రిప్టో కరెన్సీలో పెట్టుబడి పెడితే మూడింతలు లాభాలు వస్తాయని నమ్మబలికి ప్రజలను మోసం చేసిన ప్రధాన నిందితులలో ఒకరైన మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఈ అరెస్ట్ జరిగింది. ఈ కేసు వివరాల్లోకి వెళితే, తీగలగుట్టపల్లికి చెందిన నున్సావత్ భాస్కర్ అనే వ్యక్తి సెప్టెంబర్ 11, 2025న కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కోతిరాంపూర్ కు చెందిన మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్ తనకు పరిచయస్తుడని, అతను 'మెటా ఫండ్ క్రిప్టో' అనే స్కీమ్‌లో పెట్టుబడి పెట్టమని తనను ఆశ చూపించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ స్కీమ్‌లో రూ. 50 లక్షలు పెట్టుబడి పెడితే మూడింతలు లాభాలు వస్తాయని సతీష్ నమ్మబలికాడని సతీష్ మాటలు నమ్మి, భాస్కర్ గత (2024)సంవత్సరం జూన్ నెలలో రూ.15 లక్షలను సతీష్‌కు ఇచ్చారు. అంతేకాకుండా, మరింత మందిని ఈ పథకంలో చేరిస్తే ఎక్కువ లాభాలు వస్తాయని సతీష్ చెప్పడంతో, భాస్కర్ తన పరిచయస్తులైన మరో 17 మందిని కూడా ఈ స్కీమ్‌లో చేర్చారు. ఆ 17 మంది ద్వారా గత (2024)సంవత్సరం జూన్ నెలలో సతీష్ మొత్తం రూ.1.20 కోట్లు వసూలు చేశాడు. ఈ మొత్తానికి మూడు నెలల్లో మూడింతలు లాభాలు ఇస్తానని వారికి హామీ ఇచ్చాడు. అయితే, ఇప్పటివరకు ఒక్క రూపాయి తిరిగి ఇవ్వలేదని బాధితులు తమ ఫిర్యాదులో తెలిపారు. సతీష్ ను అడిగినప్పుడు డబ్బులు ఇవ్వకుండా బెదిరించాడని బాధితులు ఆరోపించారు. దీనిపై కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి, సీసీఎస్ సీఐ ప్రకాష్ గౌడ్, రూరల్ ఎస్ఐలు నరేష్, తిరుపతి, సిబ్బందితో కలిసి నిందితుడిని అరెస్ట్ చేశారు. సతీష్ వద్ద నుంచి ఒక ఐపాడ్, రెండు మొబైల్ ఫోన్లు, కొన్ని బ్యాంక్ అకౌంట్ వివరాలను స్వాధీనం చేసుకున్నారు. సతీష్‌ను కోర్టుకు, రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని త్వరలోనే పట్టుకుంటామని ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి చెప్పారు. కేసును త్వరగా చేధించి నిందితుడిని పట్టుకున్న పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.



# సాలూరలో ట్రాన్స్ఫార్మర్ ను ఢీ కొట్టిన కారు... పలువురికి గాయాలు

**బోధన్, సెప్టెంబర్ 12 ( జనంసాక్షి ) :**

బోధన్-నాందేడ్ రహదారిపై సాలూరు శివారులో ఓ కారు ప్రమాదానికి గురైంది. ఎడపల్లి నుంచి బీర్కూర్ వెళ్తున్న కారు అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ఉన్న ఎడపల్లి మండల కేంద్రంకు చెందిన ఆరుగురు యువకులకు గాయాలయ్యాయి. కారు, ట్రాన్స్ఫార్మర్ ధ్వంసమయ్యాయి.



# కుట్టు శిక్షణ.. భవితకు నిచ్చన

## పేద మహిళలకు ఉచిత కుట్టుశిక్షణ కార్యక్రమం ప్రారంభించిన హెల్త్ ఫౌండేషన్ చైర్మన్.డా.బి.ఎన్ రావు

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** మహిళలకు ఉచిత కుట్టు శిక్షణనేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ద్వారా డా. బి.ఎన్. రావు హెల్త్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో మహిళల కోసం ఉచితంగా కుట్టు శిక్షణ కార్యక్రమం కరీంనగర్ పట్టణంలో రెండవ బ్యాచ్ శుక్రవారం రోజు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బి.నరేందర్ రావు మాట్లాడుతూ... కరీంనగర్ లో పలువురు నిరుపేద 18 మంది మహిళలును ఎంపికచేశామని వీరికి నెల రోజుల పాటు ఉచితగా కుట్టు శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. ఈ శిక్షణ ప్రోగ్రాం ప్రారంభ వేడుకలో ఫౌండేషన్ చైర్మన్ డా.బి.ఎన్. రావు తోపాటు డా.ఎండి.అలీం, డా.రామ్ కిరణ్ పొలాస, నాక్ అసిస్టంట్ డైరెక్టర్ జి.రమేష్ , నాక్ సిబ్బంది పాల్గొన్నారు. ట్రైనింగ్ పూర్తిచేసిన అభ్యర్థులకు ప్రామాణిక శిక్షణ సర్టిఫికేట్ లు పంపిణీ చేయబడతాయని, ప్రస్తుతం నాక్ ద్వారా బి.యన్ రావు ఫౌండేషన్ సౌజన్యంతో




మాల్యాల, హుజురాబాద్, సిరిసిల్ల, కరీంనగర్ పట్టణాలలో 18 మంది చొప్పున శిక్షణ పొందుతున్నారని పేద , నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలనే లక్ష్యం లో బాగంగా ఈ శిక్షణ పేద కుటుంబాలకు అందిస్తున్నట్లు తెలిపారు. రాబోవు కాలంలో మరిన్ని శిక్షణా కార్యక్రమాలను నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు.

# పోచారం ప్రాజెక్టులోనికి ఈ సంవత్సరం 21.663 టీఎంసీల వరద నీరు వచ్చింది

**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 12 జనంసాక్షి**
గత కొన్ని రోజుల ముందు భారీ వర్షాల కారణంతో మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామ పరిధిలో పోచారం ప్రధాన కాలువ పూర్తిగా ధ్వంసం అయింది.ఈ సందర్భంగా ఇరిగేషన్ డిఈ. వెంకటేశ్వర్లు పోచారం కాల్వ మరమ్మత్తు పనులను ప్రారంభించారు.అలాగే రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులోనికి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.లింగంపేట్ గుండారం ప్రధాన వాగుల ద్వారా 5207



క్యూసెక్కుల వరద నీరు వస్తుందని ఇరిగేషన్ డిఈ.వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సంవత్సరం పోచారం ప్రాజెక్టులోనికి 21.663 టీఎంసీల వరద నీరు వచ్చిచేరగా దిగువకు 19.697 టీఎంసీల వరద నీరు వెళ్ళిందన్నారు.ప్రధాన కాలువ ద్వారా 0.156 టీఎంసీల నీటిని వదలడం జరిగిందని డిఈ.వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా డిఈ.వెంకటేశ్వర్లు మళ్ళీ వర్షాలు ఉన్నందున మండలంలోని ప్రజలందరూ రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# నిధులు మంజూరు చేయాలని వినతి

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 12,(జనం సాక్షి)**
మండలం లోని వేములకుర్తి గ్రామస్తులు శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు ని కలిసి వినతి పత్రం అందించారు.రజక సంఘ భవనం నిర్మాణానికి రు 5 లక్షలు మంజూరు చేయించాలని, పూజరులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని, చర్చి ప్రహరీ గోడ కు నిధులు రు 5 లక్షలు మంజూరు చేయించాలని కోరారు. ఈ సందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ నిధుల మంజూరు కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం



లో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, కాంగ్రెస్ నాయకులు పెంట లింబద్రి, పలు కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్ సి డియక్స్ నుంచి పసుపు ను తొలగించాలి

## జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి ని కోరిన పసుపు వ్యాపారులు

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 12,(జనం సాక్షి)**
ఎన్ సి డిఎక్స్ ఆన్లైన్ ట్రేడింగ్ పసుపు పంట క్రయా విక్రయాలను తొలగించాలని కోరుతు జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి ని శుక్రవారం నిజామాబాద్ కార్యలయం లో హింగోలి, నాందేడ్ ,నిజామాబాద్, మెట్ పల్లి పసుపు వ్యాపారులు కలిసి ఆన్లైన్ ట్రేడింగ్ తదితర అంశాలపై జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి కి విన్నవించారు.పసుపు విక్రయాలు ఎన్ సి డి యక్స్ చెప్పట్టడంతో రైతులకు, వ్యాపారులకు



ధరలు రావడంలేదని, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోలవని కోరారు. అంతకు ముందు చైర్మన్ గంగారెడ్డిని శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛ అందించారు.ఈ కార్యక్రమంలో పసుపు వ్యాపారులు జె పీ లడ్డా, జింతు, సందేపేజైన్, సుధాకర్,ఆరె రమేష్ ,బైరి జగన్, రాజోజు బ్రహ్మయ్య,నిజామాబాద్ ట్రేడర్ గంప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యువతి యువకులు, తల్లి తండ్రుల మాట వినాలి

## ఏకలవ్య మెడల్ పాఠశాలలో సైబర్ నేరాలు,మాదక ద్రవ్యాలు షి టీమ్స్ రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు:ఐపీఎస్ రాజేష్ చంద్ర, ఎస్ ఐ ఆంజనేయులు





**గాంధారి సెప్టెంబర్ 12 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర ఐపీఎస్ ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందంచే, గాంధారి మండల కేంద్రంలో ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో భాగంగా సైబర్ నేరాలపై పిసి ప్రవీణ్, అవగాహన కల్పించారు.టోల్ ఫ్రీ నెం,,1930, షి టీమ్స్ నెం,, 8712686094 అత్యవసర సమయంలో డయల్ నంబర్ కి100, కాల్ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫ్ డ్రైవింగ్, మాదక ద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ ,సేవించి యువత పెడదారి పట్టొద్దని, మానవ అక్రమ రవాణపై మహిళలు చిన్న పిల్లలపై జరుగు హత్య నేరాలు బాల్య వివాహాలు, చిన్న పిల్లలపై జరిగే లైంగిక నేరాలపట్ల, యువతి యువకులు, తల్లి తండ్రుల మాట వినాలని వారిని గౌరవించాలని సేల్ ఫోన్స్, యూట్యూబ్, ఇంస్టాగ్రామ్, ఫేస్ బుక్ సోషల్ మీడియాతో, జాగ్రత్తగా ఉండాలని, ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్, రామంచ తిరుపతి, యూ.శేషారావు, ఈ సి ఎస్ ప్రభాకర్, సాయిలు,పాటల మాటల ఆటల ద్వారా అవగాహన కల్పించారు. కామారెడ్డి షి టీమ్స్ సభ్యులు, కార్యక్రమంలో ఏకలవ్య మెడల్ స్కూల్ ప్రిన్సిపల్, స్కూల్స్ సిబ్బంది, పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించి క్లుప్తంగా వివరించారు.

# కాలేజీ బంగ్లా నిర్మాణానికి నిధులు విడుదల పట్ల హర్షం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లా చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన నాయకులు

రుద్రంగి సెప్టెంబర్ 12 (జనంసాక్షి)
రుద్రంగి మండల కేంద్రంలోని కాలేజీ ప్రాంతంలో కాలేజీ బంగ్లా మెయింటెనెన్స్ రిపేర్ ఖర్చుల నిమిత్తం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ 36 లక్షల 90 వేల రూపాయల నిధులు మంజూరు చేసినందుకుగాను విద్యార్థిని విద్యార్థులచే గ్రామ కాంగ్రెస్ నాయకులచేముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అదేవిధంగా ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగినది.




ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ చేలుకల తిరుపతి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రి ఉత్సవాల సార్వజనిక్ ఉత్సవ కమిటీ ఎన్నిక



**బోధన్, సెప్టెంబర్ 12 ( జనంసాక్షి ) :**
సార్వజనిక్ దేవీ నవరాత్రి ఉత్సవానికి సంబంధించి నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ మేరకు అధ్యక్షులుగా నందాల శ్యామ్, ప్రధాన కార్యదర్శిగా రాజుల దేవి పవన్ కుమార్, కోశాధికారిగా ఉద్మీర్ సందీప్, ఉపాధ్యక్షులుగా మాసుల సురేష్, ఐరన్ల రాజు, పుర్మ సతీష్, సిద్ధ సుజిత్, కస్ప లింగం కార్యదర్శులుగా పుర్మ గోపి, వాసర గంగాధర్, నందిపేట నవీన్, సిద్ధ విశాల్, సిద్ధ నితిన్, ప్రచార కార్యదర్శులుగా కడికే శివ, పురానే దిలీప్ కుమార్ లను ఎన్నుకున్నారు. విగ్రహన్ని రాజుల దేవి శ్రీరామచంద్రమూర్తి అందించగా వీరిని బోధన్ పట్టణ పుర ప్రముఖులు భక్తులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 22 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు చక్రేశ్వర శివ మందిరంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రుద్ర సత్యనారాయణ, బీర్కూర్ శంకర్, గుమ్ముల శంకర్ రెడ్డి, హారికంత్ చారీ, గుమ్ముల అశోక్ రెడ్డి, మసుల శ్రీనివాస్, సింగం రాములు యాదవ్, పసుపులేటి గోపి కిషన్, దండు సంగ్రామ్, బెంజర్ గంగారాం, పూజారి లింగం, గమరిపేట శీను, తాడు మహేష్, గుంత గంగాధర్, బాలరాజు, గౌతమ్ గౌడ్, కమల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ..!

## “ఫర్చ్యూన్ రమ” ఆధ్వర్యంలో సింగిల్ పేరెంట్ విద్యార్థులకు కిట్ల పంపిణీ

**మంథని, (జనంసాక్షి) :**
మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మంథని నియోజకవర్గం లోని సుమారు 50 మందికి పైగా సింగిల్ పేరెంట్ కలిగిన పేద విద్యార్థులకు చారిటీ కార్యక్రమంలో భాగంగా “ఫర్చ్యూన్ రమ” సంస్థ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూపాయలు 15,000 విలువచేసే కిట్లను అందజేశారు. మంథనిలోని మంత్రి కార్యాలయంలో మంత్రి శ్రీధర్ బాబు చేతులమీదుగా సదరు విద్యార్థులకు ఈ కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్ లో అత్యుత్తమ నాణ్యతతో కూడిన స్కూల్ బ్యాగ్, ట్రావెల్ బ్యాగ్, ఐరన్ బాక్స్, నోట్ బుక్స్, వాటర్ బాటిల్ తదితర విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులు ఉన్నాయి. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్ లో ఇటీవల తెలంగాణ ప్రజా ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించిన ప్రపంచ సుందరి మనుల పోటీల్లో చారిటీ కార్యక్రమంలో భాగంగా “ఫర్చ్యూన్ రమ” సంస్థ తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి పెద్ద ఎత్తున అనాథ పిల్లలకు ఈ కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. తనకు



ఉన్న సన్నిహిత్యంతో మారుమూల నియోజక వర్గమైన తమ మంథని నియోజకవర్గంలోని తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు సైతం ఈ కిట్లను అందజేసి వారి విద్య భవిష్యత్తుకు అండగా నిలవాలని కోరడం జరిగిందన్నారు. తమ విన్నపం మేరకు ఆ కార్యక్రమం కొనసాగింపుగా మంథని నియోజకవర్గంలోని సుమారు 50 మందికి పైగా సింగిల్ పేరెంట్ కలిగిన పేద విద్యార్థులకు అందజేసిన నిర్వాహకులు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డిలను మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మంథని ఆర్డిఓ సురేష్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా హిందీ భాషా దినోత్సవం

**వేములవాడ గ్రామీణం, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెక్కపల్లి లో శుక్రవారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హిందీ భాష ఉపాధ్యాయులు రేపాక రవి హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను, ఆవశ్యకతను తెలియజేశారు. అనంతరం విద్యార్థులు తాము స్వయంగా తయారు చేసిన వివిధ రకాల హిందీ భాషా సంబంధిత నమూనాలు ప్రదర్శించారు. ఎంపికైన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు లోకిని కిషన్ ఉపాధ్యాయులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయాల ఎదుట మహా ధర్నాను విజయవంతం చేయండి సుజాత సూర్యవంశీ

**బోధన్, సెప్టెంబర్ 12 ( జనంసాక్షి ) :**



మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 15వ తేదీన తహశీల్దార్ కార్యాలయాల ముందు నిర్వహించే మహాధర్నాకు వికలాంగులు, చేయూత ఫించన్ దారులు అందరు వందలాదిగా తరలిరావాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్య వంశీ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయూత పింఛన్లు పెంచుతామని చెప్పి మోసం చేస్తున్నారని, ఫించన్ పెంపు సాధన కొరకై మందకృష్ణ మాదిగ నాయకత్వంలోనే పోరాటాల ద్వారా పింఛన్ల పెంపు సాదించుకుంటామని అన్నారు. అందువల్ల కనివినీ ఎరుగని రీతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష యుద్ధానికి వికలాంగులు, చేయూత ఫించన్ దారులు సిద్ధం కావాలన్నారు.

# అక్టోబర్ రెండు వరకు బూత్ స్థాయిలో సేవా కార్యక్రమాలు!

కోరుట్ల సెప్టెంబర్12 (జనం సాక్షి): కథలాపూర్ మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం రోజున మండల అధ్యక్షులు మల్యాల మారుతి అధ్యక్షతన సేవాపక్షం మండల కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి, మండల సేవా పక్షం ఇంచార్జి లింగంపల్లి శంకర్ మాట్లాడుతూ బిజెపి జాతీయ పార్టీ . పిలుపుమేరకు . ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండు వరకు బూత్ స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. 19 గ్రామాల్లో రక్తదానం,స్వచ్ఛభారత్, సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. సెప్టెంబర్ 17న ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు, తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల్లో బూత్ స్థాయిలో బీజేపీ కార్యకర్తలంతా సమిష్టిగా పనిచేసి ఎక్కువ సంఖ్యలో ఎంపీటీసీ, సర్పంచ్ లు గెలవాలని కోరారు. కార్యక్రమంలో మల్యాల మారుతి,



కోడిపెల్లి గోపాల్ రెడ్డి,గాంధారి శ్రీనివాస్, రవీందర్ రెడ్డి,కథలాపూర్ మహేష్, గంగారాం, ప్రమోద్,శ్రీకర్, మహేష్, వినోద్, నారాయణ పాల్గొన్నారు.

# బిజెపి,బిఆర్ఎస్ తోడుదొంగలే..

- ఎంపీగా గెలిస్తే షుగర్ ఫ్యాక్టరీ కట్టిస్తా అని అన్నా ధర్మపురి అరవింద్ ఎక్కడ?
- షుగర్ ఫ్యాక్టరీలు తెరవడానికి ప్రణాళిక సిద్ధం చేసింది కాంగ్రెస్ పార్టీ.
- ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరీకి 175 కోట్ల బకాయిలు కట్టినది కాంగ్రెస్ ప్రభుత్వం.
- అవగాహన లేకుండా మాట్లాడి జిల్లా అధ్యక్ష పదవిని నవ్వుల పాలు చేయకు యాదగిరి బాబు.
- రాష్ట్ర కిసాన్ సెల్ జాయిన్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి

**మెట్ పల్లి, సెప్టెంబర్ 12,(జనంసాక్షి)**
జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి డెలిగెట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాలతో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అధ్యక్షతన రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ సత్యం రెడ్డి తన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...నిన్న జరిగిన బీజేపీ మీడియా సమావేశంలో యాదగిరి బాబు మాట్లాడిన మాటలన్నీ వట్టి మాటలేనని,మొదటిసారి ఎంపీగా గెలిస్తే షుగర్ ఫ్యాక్టరీ కట్టిస్తా అని అన్నా ధర్మపురి అరవింద్ ఎక్కడ అని ప్రశ్నించారు.తిరిగి మరో మారు ఎన్నికల స్టంట్ గా షుగర్ ఫ్యాక్టరీ తెరపైకి తెచ్చి రైతులను మోసం చేసి ఎంపీగా గెలిచిన అరవింద్ షుగర్ ఫ్యాక్టరీ పట్టించుకోలేదని అన్నారు. అప్పటి పాదయాత్రలో భాగంగా రేవంత్ రెడ్డి షుగర్ ఫ్యాక్టరీ వద్ద బస చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం ఏర్పడగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షుగర్ ఫ్యాక్టరీలు తెరవడానికి ప్రణాళిక సిద్ధం చేసి దానికి ఒక కమిటీని నియమించి ఏకకాలంలో ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ



తెరిపించడానికి పది సంవత్సరాలుగా ఉన్న బకాయిలలో 175 కోట్ల బకాయిలు చెల్లించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఉద్ఘాటించారు. అసలు షుగర్ ఫ్యాక్టరీ గురించి ఎటువంటి అవగాహన లేకుండా మాట్లాడి జిల్లా అధ్యక్ష పదవికి యాదగిరి బాబును రైతులు, ప్రజల ముందు నవ్వుల పాలు కావద్దని వాకిటి సత్యం రెడ్డి హితవు పలికారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించే విషయంలో మాట ఇచ్చి ప్రజలను మోసం చేసిందని బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిన విషయం రైతులు మర్చిపోలేదని,రైతులపై టిఆర్ఎస్ ప్రభుత్వం మోపిన కేసులను సైతం రైతులు మర్చిపోలేదన్నారు.అంతేకాకుండా ఖచ్చితంగా నన్ను భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ నియోజకవర్గ ఎంపీగా నన్ను గెలిపిస్తే నేను షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని ప్రభుత్వాన్ని ఒప్పించి తెరిపించకపోతే నా సొంత డబ్బులతో షుగర్ ఫ్యాక్టరీని నేనే కట్టిస్తానని ఎంపి అరవింద్ చేసిన వాగ్దానం చేసిన మాట నిజం కాదా అని ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ పార్టీ,బిజెపి పార్టీ రెండు పార్టీలు ప్రజల్ని మోసం చేస్తేనే గుణపాఠంగా రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం మాటమీద నిలబడ్డదని దానిని ఓరువలేని తనంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదల్లే కార్యక్రమాల్ని మానుకోవాలని హితవు పలుకారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్షాన,ప్రజల కొరకు పని చేస్తుందని త్వరలోనే షుగర్ ఫ్యాక్టరీని తెరిపించుకొని రైతుల కళ్ళల్లో ఆనందం చూసే దిశగా ప్రభుత్వం అడుగులేస్తుందని మీరెన్ని అబద్ధపు మోసపూరిత మాటలు చెప్పిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని రైతులెప్పుడూ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని అన్నారు.ఈ సమావేశంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,కాంగ్రెస్ నాయకులు కల్లెడ గంగాధర్,సింగరపు అశోక్,శంకర్,గణేష్,కోరే రాజ్ కుమార్, శ్రీలోక్,రంజిత్, అన్వర్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ లో రైతులకు

# యూరియా కష్టాలు

- సీఎం రేవంత్ రెడ్డి పై భగ్గుమన్న రైతులు. మార్పు అంటే ఇదేనా..?
- కెసిఆర్ ఉండగా రైతులకు ఇలాంటి పరిస్థితి దాపురించలేదు..!
- రైతులనుపట్టించుకోని కాంగ్రెస్ పార్టీ నేతలు..!
- నెల రోజుల నుండి పడిగాడుపులు కాస్తున్న ఒక్క యూరియా బస్తా దొరకడం లేదు..!
- కాంగ్రెస్ పార్టీ అంటే రైతుల పార్టీ అనుకున్నాం! రైతులను రాజులను చేయడం అంటే ఇదేనా..?
- కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పుతాం! రైతుల ఆవేదన

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 12(జనంసాక్షి) :** శుక్రవారం,యూరియా గోదాం వద్ద రైతులు పడిగాడుపులు కాస్తూ తమ ఆర్థనాదాలు వినిపించిన యూరియా దొరకని దుర్మార్గమైన పరిస్థితి. రైతులు అందరూ ఉదయం 6 గంటలకే యూరియా గోదాం వద్ద క్యూ లైన్ లో గంటల తరబడి నిలబడ్డారు. మూడు గంటలైనా ఒక్క యూరియా బస్తా కూడా దొరకపోవడంతో రైతులంతా కలిసి ఆందోళనకు దిగడంతో ఉన్నటువంటి తక్కువ స్టాకును పంచడానికి ప్రయత్నం చేయడంతో రైతులు గగ్గోలు పెట్టారు. ఇదేం పద్ధతి ఒక్క యూరియా బస్తా ఇవ్వడానికి ఇంత తిప్పలపడాలా! ఈ దుర్మార్గపు పాలన పరిస్థితి ఎప్పుడైనా ఉందా అంటూ నిలదీశారు. రైతులను రారాజులను చేస్తామంటూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన విధంగా గుణపాఠం చెప్పుతామని రైతులు హెచ్చరించారు. గత పది సంవత్సరాల కాలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉండగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడలేదని, యూరియాతోపాటు విత్తనాలు ఇతరాత్ర మందులు అన్ని రైతులు ఎన్ని తీసుకుంటే అన్ని ఇచ్చేవారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత రైతాంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ కనీసం యూరియా బస్తాలు కూడా ఇవ్వలేని స్థితిలో ఉంటే కాంగ్రెస్ పార్టీ రైతులను రారాజులుగా ఏమి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 10 సంవత్సరాలలో రైతులు ఆనందోత్సవాల మధ్య బ్రతికారని,కానీ నేడు రైతాంగం దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోందంట అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి యూరియా కోసం ఎందుకు చర్యలు చేపట్టడం లేదంటూ రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా విమర్శలు గుప్పించారు.ఒక్క యూరియా బస్తా ఇవ్వని ప్రభుత్వం రైతులకు ఏమి న్యాయం చేస్తుందని వారు నిలదీశారు. యూరియా బస్తాల కోసం రైతులు పడిగాడ్పులు కాశారు. అయినా ఒక్క బస్తా ఇవ్వడంతో సంతృప్తి చెందక ఆందోళన చెందుతూ ఆవేదన వ్యక్తం చేశారు.యూరియా గోదాంవద్ద తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొనడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి రైతులను శాంతింపజేసిన వారి ఆందోళన విరమించలేదు. ఎస్సై శ్రావణ్ కుమార్ రైతులకు నచ్చజెప్పి యూరియా ఇప్పించేందుకు ప్రయత్నం చేశారు.యూరియా స్టాక్ లేకపోవడంతోకొంతమంది రైతులు తమకు కావాల్సిన యూరియా కోసం పడిగాడుపులు కాస్తూ గోదాం వద్దే కూర్చున్నారు.మహిళలు మహిళా వృద్ధురాలు క్యూలైన్లో నిలబడి వారం రోజుల నుండి ఇదే తతంగం నడుస్తోందని ఒక యూరియా బస్తా కూడా ఇవ్వడం లేధని ఆవేదన వెల్లదీశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూనియన్ అందించాలని పలువురు రైతులు మహిళలు కోరుతున్నారు.

**యూరియా దొరకక ఇబ్బందులు పడుతున్నాం**



గత కొన్ని రోజులుగా యూరియా దొరకక గోదాం వద్దే పడిగాడ్పులు కాస్తూ ఇబ్బందులు పడుతున్న మా ఇబ్బందులు ఎవరు పట్టించుకోవడం లేదు. ఇలాంటి ప్రభుత్వాన్ని ఎప్పుడు చూడలేదు. రైతుల ఆవేదన.

**గత కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం చెప్పులు వేసే పరిస్థితి దాపురించింది**



గత పది సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ పాలన గుర్తుచేసే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తయారయిందని, యూరియా కోసం చెప్పులు లైన్ లో పెట్టుకుని క్యూ వరుసలో నిలబడే పరిస్థితి దాపురించిందని యాదవ నగర్ కు చెందిన రైతు తన నిరసన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా రైతులను ఆదుకొని యూరియా అందించాలని డిమాండ్ చేశారు.



కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు వ్యవసాయం చేసే పరిస్థితి లేదు. యూరియా బస్తా ఇవ్వని రేవంత్ రెడ్డి వెంటనే గద్దె దిగాలి. ఒక్క యూరియా బస్తా కోసం నాలుగు గంటలు క్యూ లైన్ లో నిలుచున్న దొరకని పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో దాపురించిందని అశోక్ నగర్కు చెందిన రైతు రాజేందర్ తన ఆవేదన వ్యక్తపరిచారు.

**కెసిఆర్ ప్రభుత్వమే బాగుండే!**



కెసిఆర్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వలేదు. గ్రామీణ ప్రాంత రైతు ఆందోళన. గత పది సంవత్సరాలు సీఎం కేసీఆర్ పరిపాలించినప్పుడు రైతులకు యూరియా కొరత రాలేదు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎప్పుడు చూడలేదు. రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్కు గుణపాఠం తప్పదని రైతు ఆవేశం వెలుబుచ్చాడు.

**ఐదు రోజులు కావస్తున్న ఒక్కయూరియా బస్తా దొరకలేదు.**

**వృద్ధురాలి ఆవేదన**



ఐదు రోజుల నుండి యూరియా కోసం వృద్ధురాలు నైనా నేను వచ్చి గోదాం వద్ద ఉంటున్న ఇప్పటివరకు ఒక్క యూరియా బస్తా ఇవ్వలేదని వృద్ధ మహిళ రైతు తన ఆవేదనను వెలిబుచ్చారు.





## డిగ్రీ కళాశాల మైదానాన్ని పరిశీలించిన మంత్రి సీతక్క షబ్బీర్ అలీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (జనం సాక్షి)
కామారెడ్డి పట్టణంలోని డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ పరిశీలించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మంత్రి సీతక్క గ్రౌండ్ ను పరిశీలించి అధిక వర్షాల కారణంగా సభ నిర్వహణకు అనుకూలంగా లేదని అధిష్టానానికి తెలియజేశారు ఈనెల 15న జరిగే సభను వాయిదా వేసి ఒకటి రెండు రోజుల్లో తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

## యూరియా కొరతకు కారణం కేంద్రమే

**రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకటి శ్రీహరి**



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :**తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణమని తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకటి శ్రీహరి విమర్శించారు. నిజామాబాద్ నగరంలోని బైపాస్ లో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్రమంత్రి వాకాటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రాష్ట్రానికి సరిపడేంత యూరియా పంపకుండా తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ద్రోహం చేస్తోందని, దీంతో తెలంగాణ రాష్ట్ర రైతులు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇప్పటి వరకు రైతులకు యూరియా సరిపడినంత పంపిణీ చేశామని, ఈ వర్షాకాలంలో పంటలు ఎక్కువగా పండిస్తున్న తరుణంలో యూరియా ఎక్కువ అవసరం ఉన్నందున కొంత ఇబ్బంది కలిగినప్పటికీ, రైతులు కొంతమంది స్టాక్ ఉంచుకోవడంతో ఇతర రైతులకు దొరకడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని సిఎం రేవంత్ రెడ్డి కలిసి ప్రతి సంక్షేమ పథకాలపై, నిధులపై, యూరియా సరఫరాపై మాట్లాడడం జరిగిందని అన్నారు. ఈనెల 15 న నిర్వహించబోయే బీసీ డిక్లరేషన్ బహిరంగ సభను విజయవంతం చేయాలని మంత్రి వాకటి శ్రీహరి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున వచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ కట్టుబడిందని కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకటి శ్రీహరి అన్నారు. బీసీలు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యం ఇస్తుందని మాట ఇస్తే తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బిసి రిజర్వేషన్ బిల్లుకు ఇంకా గవర్నర్ ఆమోదం తెలుపలేదని, దీనిపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తున్నట్లు మంత్రి శ్రీహరి తెలిపారు. కామారెడ్డి లో నిర్వహించబోయే సభ ద్వారా మరిన్ని సంక్షేమ పథకాలపై ప్రకటన చేస్తామని మంత్రి తెలిపారు. జనాభా ప్రతిపాదన ప్రకారం రిజర్వేషన్ ఉండాలనేది రాహుల్ గాంధీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రిజర్వేషన్లు సాధించిన తర్వాతే సంస్థాగత ఎన్నికలకు వెళ్తామని అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా చేస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డి సర్కారు దీనికి అనుకూలంగా పనిచేస్తోందని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ నిర్వహించేందుకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించి స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్లాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్ పంపించామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి, బీసీలను రాజకీయంగా ఎదిగే విధంగా అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ మీడియా సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్, భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, డైరీ ఫాం కార్పొరేషన్ చైర్మన్ అమిత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు